ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -273 | పేజీలు - 8 వెల - 03/- | ఆదివారం 18 జనవరి 2026



## రిపబ్లిక్ డే వేడుకలకు ఉగ్రముప్పు

**దాడులకు ప్రణాళికలు రచిస్తున్న ఖలిస్థాని, బంగ్లాదేశ్ ఉగ్రవాద సంస్థలు**

**హర్యానా, ఢిల్లీ-ఎన్‌సీఆర్, యూపీ, రాజస్థాన్ రాష్ట్రాలలో హైఅలర్ట్**

**ఢిల్లీతో పాటు ప్రముఖ నగరాలు, ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశాలు**

**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకలను లక్ష్యంగా చేసుకుని ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా ఉన్న ఉగ్రవాద సంస్థలు దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. హర్యానా, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఉగ్ర నెట్‌వర్క్‌నుమిగతా 2లో...



# గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రత్యేక ప్రోత్సాహం

**గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్**

**గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌కు సిఎం శంకుస్థాపన**

**2027 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుందన్న చంద్రబాబు**

**గ్రీన్ అమ్మోనియా ఓ మైలు రాయి అన్న పవన్ కళ్యాణ్**

కాకినాడ,**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారు. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది.మిగతా 2లో...

## బీహార్ తరవాత ఇప్పుడు బెంగాల్ వంతు

**ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో మమత విఫలమైందని విమర్శ**

**బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్న నరేంద్ర మోదీ**

**కేంద్రం ఇస్తున్న నిధులను మమతా బెనర్జీ కొల్లగొడుతోందని విమర్శ**





కోల్‌కతా,**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
బీహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక పశ్చిమ బెంగాల్‌కు సమయం ఆసన్నమైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. బెంగాల్ పర్యటనలో భాగంగా మాల్దాలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో మమతా బెనర్జీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను మమతా బెనర్జీ ప్రభుత్వం కొల్లగొడుతోందని మోదీ ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి హింస, బుజ్జగింపు రాజకీయాలు కావాలని ఆయన విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన నొక్కి చెప్పారుమిగతా 2లో...

## పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు సిఎం చంద్రబాబు



**నేడు బయలుదేరనున్న ప్రత్యేక బృందం**



## లిక్కర్ స్కామ్ కేసులో విజయసాయి రెడ్డికి ఈడీ నోటీసులు

**ఈ నెల 22న ఢిల్లీ లేదా హైదరాబాద్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసిన ఈడీ**

వైసీపీ హయాంలో మద్యం సరఫరాదారులు, డిస్టిలరీల నుంచి భారీ మొత్తంలో ముడుపులు స్వీకరించి, ఆ డబ్బును హవాలా మార్గంలో తరలించినట్లు అభియోగాలుసిట్ ఇప్పటికే సేకరించిన కీలక పత్రాలు, సాక్ష్యాల ఆధారంగా విచారణను వేగవంతం చేసిన ఈడీఆంధ్రప్రదేశ్‌లో వైకాపా ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మిగతా 2లో...




## ఎపిఎస్ ఆర్టీసికి ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు

**బస్టాండ్‌లలో ఆటోమెటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్**

**ఆర్టీసి అధికారులు, సిబ్బంది కృషిని అభినందించిన మంత్రి**

అమరావతి,**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు మరో జాతీయ అవార్డు దక్కింది. రాష్ట్రవ్యాప్తంగా బస్టాప్‌లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ విజయవంతంగా అమలు చేసినందుకు గానూ ఏపీఎస్‌ఆర్టీకి ప్రతిష్టాత్మకమైన గవర్నెన్స్ నౌ 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అవార్డ్ వరించింది.మిగతా 2లో...

## జగన్ చర్యలతో అమరావతికి ఐదేళ్ల కష్టం

**భూములిచ్చిన రైతులను నానా యాతన పెట్టారు**

**మూడు రాజధానుల పేరుతో డ్రామాలు**

**మండిపడ్డ మంత్రి కొలుసు పార్థసారథి**



అమరావతి,**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్లు కాలయాపన చేసి, ఒక్క రాజధానినైనా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారని మంత్రి కొలుసు పార్థసారథి ఘాటు విమర్శలు చేశారు. ఇది తుగ్లక్ పాలనకు సమానమని మంత్రి విమర్శించారు. ఈ మేరకు రాజధాని అమరావతి అభివృద్ధిపై మంత్రి కొలుసు పార్థసారథి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014లో అసెంబ్లీలో అమరావతికి మద్దతిచ్చిన జగన్ రెడ్డి.మిగతా 2లో...

## రిజర్వేషన్లు ఖరారు

**తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో కీలక ముందడుగు**

**రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

**ఎన్నికల సంఘానికి అందనున్న రిజర్వేషన్ల జాబితా**

హైదరాబాద్,**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. శనివారం సాయంత్రానికి మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కానుంది. రాత్రికి లేదాఆదివారం ఉదయానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది. ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎస్‌ఈసీ సిద్ధంగా ఉంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. 10 కార్పొరేషన్లలో ఎస్సీ-1, ఎస్టీ-1, బీసీ-3(ఒకటి మహిళ)లకు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఐదు స్థానాలకు గానూ ఏకంగా నాలుగు మిగతా 2లో...






## గ్రామస్థాయిలో ఉద్యోగుల అటెండెన్స్

**పేస్ రికగ్నేషన్‌కు ప్రభుత్వం నిర్ణయం**

అమరావతి,**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పని తీరును మరింత పర్యవేక్షించేందుకు ఆంధప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల అటెండెన్స్ కోసం ఫేస్ రికగ్నిషన్ ఆధారిత మొబైల్ యాప్‌ను తప్పనిసరి చేయాలని నిర్ణయించింది. ఇకపై ఈ యాప్ ద్వారా హాజరు నమోదు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కార్యాలయ సమయాలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.మిగతా 2లో...

## పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు

**పాలమూరు అన్యాయం చేసిన కెసిఆర్**

**బిఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం**

**పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం**

**రూ.1,284 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన**

**జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పిన సిఎం రేవంత్**

మహబూబ్‌నగర్,**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారి చెమట అందులో ఉంటుందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది.మిగతా 2లో...



# గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రత్యేక ప్రోత్సాహం



(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికాం అని అన్నారు. కాకినాడలో ఏర్పాటయ్యేది ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ. 2027 జూన్ నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు అనినారు. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండేది మనదేశంలోనే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ .. మన రాష్ట్రానికి వరం అని అన్నారు. మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మర్చిపోకూడదు. ఆలోచనలు ఆచరణలో పెట్టేవారు చాలా కొద్ది మందే ఉంటారు. వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చింది. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారు. ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేస్తోంది. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవుతుందని అన్నారు. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలి. గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉందని సీఎం అన్నారు. బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తాను పుట్టి పెరిగిన కాకినాడకి అనిల్ ఎంతో



చేస్తున్నారని అభినందించారు. అనేక కష్టాలను తట్టుకుని ఏఎమ్ గ్రీన్ కంపెనీ పెట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా కీలకం. క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం అన వివరించారు. కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి. రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో ఇది గేమ్ ఛేంజర్ కానుంది. ఈ ప్రాజెక్టు వల్ల వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారని అన్నారు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తెలుసు. పార్టీలు మారవచ్చు.. కానీ, ప్రభుత్వ వ్యవస్థ శాశ్వతం అని పవన్ అన్నారు.

# పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్దండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. గతంలో పాలమూరు జిల్లా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి కొడతారని సీఎం అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదదని, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు

వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీహార్ తరవాత ఇప్పుడు బెంగాల్ వంతు

.(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి అసలైన సవాల్ చొరబాటుదారులేనని మోదీ పేర్కొన్నారు. చొరబాట్లను అరికట్టడంలో తృణమూల్ ప్రభుత్వం విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. మాల్దా, ముర్షీదాబాద్ వంటి ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగడానికి చొరబాట్లే కారణమని ఆయన ఆరోపించారు. బెంగాల్ రాష్ట్రానికి వరద సహాయ నిధులను కేంద్రం 40 సార్లు అందించినా, ఆ నిధులు అసలైన లబ్ధిదారులకు చేరలేదని ప్రధానమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చే బీజేపీ ప్రభుత్వం ఇక్కడ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నారని ఆయన అన్నారు.

**పట్టాలకెక్కిన తొలి వందేభారత్ స్లీపర్**

**మాల్దాలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని**

భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ




జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హౌవ్‌డా- నుంచి అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్‌ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్‌ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

## జగన్ చర్యలతో అమరావతికి ఐదేళ్ల కష్టం

(మొదటి పేజీ తరువాయి)

2019 ఎన్నికల ముందు అక్కడే ఇల్లు కట్టుకున్నానని ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక దానిని నాశనం చేయడం ఘోరమైన నమ్మకద్రోహమని ఆరోపించారు. సీఎం చంద్రబాబు పిలుపునకు 29వేల మంది రైతులు ముందుకు వచ్చి 33వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది ప్రపంచంలోనే అరుదైన సంఘటన అని మంత్రి అన్నారు. అమరావతిని ఎడారిగా, శ్మశానంతో పోల్చి, కమ్మరావతి - బ్రహ్మరావతి వంటి నీచమైన మాటలతో ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొట్టడంతో వైసీపీ రాజకీయాల స్థాయిని బయటపెట్టిందని పేర్కొన్నారు. న్యాయం కోసం శాంతియుతంగా ఉద్యమించిన రైతులు, మహిళలపై పోలీసులతో దౌర్జన్యం చేయించి ఉద్యమాన్ని అణచివేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించిందని మంత్రి ఆరోపణలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజల కోపానికి గురైన వైసీపీకి అమరావతి పాపమే శాపమైందని.. కేవలం 11 సీట్లకే పరిమితమైందన్నారు. నదీ ఒడ్డున రాజధాని ఎందుకు అని ప్రశ్నించే జగన్‌కు.. లండన్, వాషింగ్టన్, కైరో వంటి ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందిన విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమని మంత్రి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు.. సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన చంద్రబాబు..


ఇప్పుడు అమరావతిని క్వాంటం వ్యాలీగా మార్చి రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, నాబార్డ్ నుంచి వేల కోట్ల నిధులు సమీకరించి అమరావతిలో పనులను వేగంగా ప్రారంభించిందని మంత్రి తెలిపారు. అమరావతిలో భూముల విలువ పెరగడం ద్వారా వచ్చే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న స్పష్టమైన ఆర్థిక దృష్టితో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. 30 శాతం గ్రీన్ కవర్, 10 శాతం వాటర్ బాడీస్‌తో.. పర్యావరణానికి హానిలేకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు. పీపీపీ విధానంలో పెట్టుబడులు పెడితే అరెస్ట్ చేస్తామని బెదిరించడం ద్వారా జగన్ పెట్టుబడిదారులను భయపెట్టి, గతంలో సోలార్ ఒప్పందాల రద్దుతో రాష్ట్రాని వేల కోట్ల నష్టం తెచ్చారని పార్థసారథి ఆరోపించారు. జగన్‌కు నిజంగా ప్రజలపై ప్రేమే ఉంటే.. రాజధానిపై ఉన్న సందేహాలను అసెంబ్లీకి వచ్చి చర్చించాలి తప్ప, బయట ఉండి విష ప్రచారం చేయడం సరైన రాజకీయ ధోరణి కాదన్నారు. 2027-28 నాటికి అంతర్జాతీయ స్థాయి అమరావతిని, అలాగే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

## రిపబ్లిక్ డే వేడుకలకు ఉగ్రముప్పు

(మొదటి పేజీ తరువాయి)

విస్తరిస్తున్నట్లు సమాచారం ఉందని, అక్కడ హైఅలర్ట్ ప్రకటించినట్లు తెలిపారు.దేశ అంతర్గత భద్రతను దెబ్బతీయడానికి ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేస్తోన్న ఉగ్రవాద సంస్థలు స్థానిక గ్యాంగ్‌స్టర్లను ఉపయోగించుకుంటున్నాయని పేర్కొన్నాయి. గత ఏడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీతో పాటు ప్రముఖ నగరాలు, ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశారు.

పంజాబ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్లు విదేశాల నుంచి పనిచేస్తున్న ఖలిస్తానీ, రాడికల్ హ్యాండ్లర్లకు సహకరిస్తున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి. “ఉగ్రవాద సంస్థలు తమ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి, అంతర్గత భద్రతను దెబ్బతీసేందుకు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకుంటున్నాయి” అని పేర్కొన్నాయి.



## ఏపీఎస్ ఆర్టీసికి ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

ఈ అవార్డు ద్వారా ప్రయాణికుల సౌకర్యార్థం డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించిన ఏపీఎస్‌ఆర్టీసీ కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. అవార్డుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందిస్తూ.. ఏపీఎస్‌ఆర్టీసీకి ప్రతిష్ఠాత్మక గవర్నెన్స్ నౌ - 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అవార్డు రావడం గర్వకారణమని అన్నారు. ఈ విజయం ఆర్టీసీ అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది అందరూ ప్రజలకు అంకితభావంతో అందిస్తున్న సేవలకు నిదర్శనమని అభివర్ణించారు. ప్రధాన బస్టాప్‌లలో అమలు చేసిన ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా ప్రయాణికులకు రియల్- టైమ్, స్పష్టమైన సమాచారం అందుతోందని తెలిపారు. ముందస్తు సమాచారం అందించడం వల్ల సేవల నాణ్యత గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు. అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఏపీఎస్‌ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో పాటు సిబ్బందిని మంత్రి అభినందించారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని ఆర్టీసీ ముందడుగులు వేస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులకు మరింత ఆధునిక, సౌకర్యవంతమైన సేవలు అందిస్తామన్నారు. ప్రజా రవాణా రంగంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పండుగల సమయంలో సాధారణ ఛార్జీలు కొనసాగిస్తూ ఏపీఎస్‌ఆర్టీసీని దేశానికి ఆదర్శంగా నిలబెడతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులకు మరింత ఆధునిక, సౌకర్యవంతమైన సేవలు అందిస్తామన్నారు. ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఢిల్లీలో అవార్డు అందుకున్నారు.

# రిజర్వేషన్లు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

స్థానాలను మహిళలకు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్సీ-17, ఎస్టీ-5, బీసీ-38, జనరల్-61 కేటాయించడం జరిగింది.కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు... ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ - ఎస్టీ (జనరల్),రామగుండం కార్పొరేషన్- ఎస్సీ (జనరల్),మహబూబ్‌నగర్ కార్పొరేషన్- బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్- బీసీ (జనరల్), కరీంనగర్ కార్పొరేషన్ - బీసీ (జనరల్), ఖమ్మం కార్పొరేషన్- మహిళ (జనరల్), నిజామాబాద్ కార్పొరేషన్- మహిళ (జనరల్), వరంగల్ కార్పొరేషన్- జనరల్, జీహెచ్‌ఎంసీ - మహిళ (జనరల్)నల్లగొండ కార్పొరేషన్- మహిళ (జనరల్) కు కేటాయించారు.

## లిక్కర్ స్కామ్ కేసులో విజయసాయి రెడ్డికి ఈడీ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసులో వైసీపీ మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22న ఢిల్లీ లేదా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది.ఇప్పటికే ఈ కేసులో పలువురు రాజకీయ నేతలు, అధికారుల పేర్లు వెలుగులోకి రాగా, తాజాగా విజయసాయి రెడ్డికి నోటీసులు అందడం చర్చనీయాంశమైంది.

మద్యం సరఫరాదారులు, డిస్టిలరీల నుంచి భారీ మొత్తంలో ముడుపులు స్వీకరించి, ఆ డబ్బును హవాలా మార్గంలో ఇతర రాష్ట్రాలు లేదా విదేశాలకు తరలించినట్లు అభియోగాలున్న నేపథ్యంలో ఈడీ దర్యాప్తు చేస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ఇప్పటికే సేకరించిన కీలక పత్రాలు, సాక్ష్యాల ఆధారంగా ఈడీ విచారణను మరింత వేగవంతం చేసినట్లు తెలుస్తోంది.

## గ్రామస్థాయిలోఉద్యోగుల అటెండెన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఆలస్యం, గైర్హాజరు లాంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకునే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. ఇక, ప్రస్తుతం రీ-సర్వే కార్యక్రమాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మాత్రం ఈ అటెండెన్స్ యాప్ నుంచి తాత్కాలిక మినహాయింపు ఇవ్వనున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఫీల్డ్‌లో పని చేస్తున్న వారి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కాగా, ఇటీవల కొంతమంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఆఫీసుల్లో అందుబాటులో ఉండటం లేదన్న ఫిర్యాదులు అధికారుల దృష్టికి వచ్చాయి. ప్రజలకు సక్రమంగా సేవలు అందడం లేదని, కార్యాలయాల్లో ఉద్యోగులు కనిపించకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి అని సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. కాగా, ప్రజలకు నేరుగా సేవలు అందించే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఉద్యోగుల పని తీరును మెరుగుపరచడం, జవాబుదారీతనం పెంచడం లక్ష్యంగా ఈ ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ యాప్‌ను తీసుకొస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇక, ఈ కొత్త విధానం అమలుతో గ్రామ, వార్డు సచివాలయాల్లో సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందనున్నాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.


## పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు సిఎం చంద్రబాబు

అమరావతి,జనవరి17(ఆర్ఎన్ఎ):ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా.. ఇప్పటికే పలు మార్లు విదేశీ పర్యటనలకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఆదివారం దావోస్ పర్యటనకు బయల్దేరనున్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పర్యటనలో ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో తొలి రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు 20కు పైగా దేశాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలతో భేటీ అయి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి అవకాశాలపై చర్చించనున్నారు. ఇక, 4 రోజుల పర్యటనలో మొత్తం 36 కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. ఐబీఎం , గూగుల్ క్లౌడ్, ఏపీ మోలర్ మెర్స్క్ వంటి ప్రముఖ సంస్థల సీఈవోలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే స్విట్జర్లాండ్, యూఏఈతో పాటు పలు దేశాల ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం చంద్రబాబు అంతర్జాతీయ వేదికపై వివరించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ఈ పర్యటన జరగనుందని అధికారులు తెలిపారు. దావోస్ పర్యటన పూర్తయ్యాక ఈ నెల 23న సీఎం చంద్రబాబు అమరావతికి తిరిగి రానున్నారని వెల్లడించారు.

# ఇరాన్ అల్లర్ల కుట్రదారు ట్రంప్

### తీవ్ర విమర్శలు చేసిన ఇరాన్ సుప్రీం ఖమేని

టెహ్రాన్,జనవరి17(ఆర్ఎన్ఎ):



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిరసనలకు మద్దతిచ్చిన ట్రంప్‌ను నేరస్థుడిగా పరిగణిస్తున్నామన్న ఆయన.. ఇరాన్‌లో ఆందోళనలకు, ప్రాణ నష్టానికి ఆయనే కారణమని ఆరోపించారు. ఇటీవల చోటు చేసుకున్న ఆందోళనల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఖమేనీ తొలిసారి ప్రస్తావించారు.ఇటీవల ఆందోళనల వెనుక అమెరికా కుట్ర దాగుంది. ఇరాన్‌ను అణచివేయడం, ఆధిపత్యం చలాయించడం వారి లక్ష్యం. ఆందోళనల వేళ అమెరికా అధ్యక్షుడు స్వయంగా వ్యాఖ్యలు చేస్తూ నిరసనకారులకు మద్దతు ప్రకటించారు. అందుకే ఆయన్ను నేరస్థుడిగా పరిగణిస్తున్నాం. నిరసనల్లో పాల్గొన్నవారు అమెరికా కోసం పనిచేసిన వారే. విద్యా సంస్థలు, ప్రార్థనా మందిరాలను ధ్వంసం చేశారు. ఎంతో మందిని గాయపరిచారు‘ అని సుప్రీం లీడర్ ఖమేనీ పేర్కొన్నారు. ఆందోళనకారులు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న మందుగుండు సామగ్రిని వినియోగించారని ఖమేనీ ఆరోపించారు. యుద్ధం వైపు దేశాన్ని తీసుకెళ్లాలని అనుకోవడం లేదన్నారు. నేరస్థుల్లో విదేశీయులూ ఉన్నారన్నారు. నేరస్థులెవరినీ విడిచిపెట్టబోమని, కేసులను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఆందోళనల్లో పాల్గొన్న వారిలో దాదాపు 800 మందికి ఇరాన్ మరణశిక్ష అమలు చేస్తుందనే వార్తలు వచ్చాయి. అమెరికా హెచ్చరికల నేపథ్యంలో గల్ఫ్ దేశాలు జోక్యం చేసుకోవడం తదితర పరిణామాల తర్వాత ఇరు దేశాలు వెనక్కి తగ్గినట్లు కనిపించింది. ఈ నేపథ్యంలో ఖమేనీ స్పందిస్తూ అమెరికాపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఇరాన్ హింసాత్మక ఘటనల్లో ఇప్పటి వరకు 3వేలకు పైగా మరణించినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడించాయి.

# అంబేద్కర్ గారిని అవమానించిన కొన్యాల నయా సర్పంచ్

హత్నూర :17 జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్ )

అంబేద్కర్ గారిని అవమానించిన కొన్యాల సర్పంచ్ ఈ సంఘటన కొన్యాల గ్రాములో జరిగింది 11-12-2025 నాడు సర్పంచ్ ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దానంపల్లి సుజాత గారు గెలవడం జరిగింది ఎంపీటీసి, జడ్పీటీసీ ఎన్నికలు రానున్న వేల ఎంపీటీసి కూడా మేమే కైవసం చేసుకోవాలని ఊరిలో వున్నా రోడ్లపై వున్నా దుమ్ము ధూళి కూలీ మనుషులను పెట్టి ఊరంతా సాప్ చేయించారు అలాగే గాంధీజీ గారి విగ్రహం దగ్గర చెత్త చేదారం లేకుండా కానీ అంబేద్కర్ గారు మనకు ఓటు హక్కును కల్పించారు అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ద్వారా ఈరోజు మనం పదవులు అనుభవిస్తున్నాం అంబేద్కర్ గారు రాసిన హక్కుల ద్వారా సర్పంచ్ గ గెలిచినా సుజాత గారు అదే అంబేద్కర్ గారిని అవమానిచడం సిగ్గు చేటు వెంటనే అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర చెత్త చేదారం 22-01-26 అప్పటివరకు తొలిగించకపోతే



సర్పంచ్ పదవికి మరియు సెక్రటరీ పదవికి రాజీనామా చేసేవరకు ఊరుకోమని ఇప్పటికైనా అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర తొలిగించకపోతే మీరు సర్పంచ్ పదవికి మరియు సెక్రటరీ పదవికి అనర్హులుగా ప్రకటించాలని కలెక్టర్ గారిని కలుస్తమని కొన్ని కుల సంఘాలు హెచ్చరిస్తున్నాయి



## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 17 రిపబ్లిక్ న్యూస్**

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై నాగేశ్వరరావు కథ మేరకు... చౌడేపల్లి తిరుపతి ప్రధాన రహదారి సింగిరిగుంట బస్సు స్టేజికి కొంత దూరంలో గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడిన సమాచారం అందింది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని గుర్తుతెలియని వ్యక్తిని అదేవిధంగా గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ట్లుగా తెలుసుకొని గాయపడ్డ వ్యక్తిని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వ్యక్తి యొక్క ఫోటో సోషల్ మీడియాలో హల్చల్ కావడంతో సదరు వ్యక్తి చౌడేపల్లి మండలం పంచాయతీ కేంద్రం పరికిదొన కొమ్ము శ్రీనివాసులు 52 గా గుర్తించారు గాయపడ్డ వ్యక్తి మరణించడంతో మృతుని భార్య ఓబులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అక్కడే మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం

### : రూ లక్ష ఆస్తి నష్టం



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 17 రిపబ్లిక్ న్యూస్**

షార్ట్ సర్క్యూట్తో పూరిగుడి దగ్ధమైన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది బాధితురాలు కథనం మేరకు... చౌడేపల్లి మండలం కాగతి పంచాయతీ పలగార్లపల్లికి చెందిన రెడ్డమ్మ పూరి గుడిసెలో నివసిస్తోంది ఈ క్రమంలో తన కుటుంబంలో వ్యక్తి గుడిసెలో లాప్టాప్ కు కరెంటు నుంచి ఛార్జింగ్ పెట్టుకున్నాడు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో లాప్టాప్ చార్జింగ్ వైరులో ఏర్పడ్డ విద్యుత్ షార్క్యూట్ మూలంగా గుడిసెకు నిప్పంటుకుంది.ఆ సమయంలో గ్రామంలో పండుగ ఉండడంతో గుడిసె నుంచి మంటలు చెలరేగడం గుర్తించిన స్థానికులు మంటలను అదుపులోకి తెచ్చారు ఆలోపే ఇంట్లో ఉన్న రూ. 50 వేలు లాప్టాప్ పూర్తిగా కాలిపోయాయి. అంతేకాకుండా నిత్యవసర సరుకులు ఖాళీ అయినట్లు బాధితురాలు రెడ్డమ్మ వాపొయింది ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**గువ్వల రమేష్ రెడ్డిచే ఆర్థిక సాయం :** విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి నిరుపేద రెడ్డమ్మకు ఆర్థిక సాయం అందించారు ఆయన అనుచరులు నాగరాజు రెడ్డి గంగాధర్ గంగరాజు తదితరులు బాధితురాలకు నగదును అందించారు.



## క్రికెట్ ఆడుతూ కుప్పకూలిన యువకుడు



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 17 రిపబ్లిక్ న్యూస్**

క్రికెట్ ఆడుతూ యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని వెంగళపల్లి పంచాయతీ పెద్దూరుకు చెందిన సహదేవ రెడ్డి కుమారుడు తేజ 22 గ్రామానికి సమీపంలోని పాలెంపల్లి వద్ద క్రికెట్ టోర్నమెంట్ కు వెళ్ళాడు అక్కడ ఫీల్డింగ్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలాడు. సహచరులు వెంటనే అతన్ని చౌడేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇక్కడ అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో పుంగనూరుకు సిఫారసు చేశారు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## డాక్టర్ లోకనాథం చే ఆరోగ్య కేంద్రం తనిఖీ



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 17 రిపబ్లిక్ న్యూస్** అన్నమయ్య జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ లోకనాథం స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు ముఖ్యంగా 104, 108 వాహనాలను తనిఖీ చేసి వాటిలో గల సామర్థ్యాన్ని పలు విషయాలను పైలట్లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను గురించి ఏఎన్ఎం లకు వివరించారు 70 ఏళ్లకు పైబడి ఉన్న వృద్ధులను కార్యక్రమంలో భాగస్వాములు చేయాలన్నారు అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రేడ్ బకాయిలపై 'కొరడా'

## షరాఫ్ బజార్‌లో 196 దుకాణాలకు క్లోజర్ నోటీసులు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 17)**

కర్నూలు నగరపాలక సంస్థకు రావాల్సిన ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లను మున్సిపల్ అధికారులు వేగవంతం చేశారు. పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించని వ్యాపారులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం షరాఫ్ బజార్ పరిధిలో సుమారు రూ.15 లక్షల ట్రేడ్ లైసెన్స్ బకాయిలు చెల్లించని 196 దుకాణాలకు క్లోజర్ నోటీసులు జారీ చేశారు. క్లోజర్ నోటీసులు ఇచ్చినప్పటికీ బకాయిలు చెల్లించకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్న మూడు షాపులను సీజ్ చేసినట్లు మున్సిపల్ సిబ్బంది వెల్లడించారు.మున్సిపల్ నిబంధనలను అతిక్రమిస్తూ వ్యాపారాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని, బకాయిలు చెల్లించని పక్షంలో మరింత కఠిన చర్యలు తప్పవని ప్రజారోగ్య సిబ్బంది హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ బకాయిలు చెల్లించడం ప్రతి వ్యాపారి బాధ్యతని పేర్కొంటూ, వెంటనే బకాయిలు చెల్లించి సహకరించాలని నగరపాలక సిబ్బంది వ్యాపారులను కోరారు.
నగర అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రజా సౌకర్యాల నిర్వహణకు ఈ వసూళ్లు ఎంతో కీలకమని అధికారులు వివరించారు.ఈ తనిఖీల్లో శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్‌బాబు, ఆర్. రాజు, మునిస్వామి, అనిల్‌కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల కేంద్రంలో జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం స్థలము కొరకై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ రాములు నాయక్ ని కలిసిన మండల అధ్యక్షులు గూగ్లావల్ చిరంజీవి

**రాయికల్ పట్టణం జనవరి 17( రిపబ్లిక్ న్యూస్)**

గిరిజన సమస్యలు ప్రజాప్రతినిధుల దృష్టికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జగిత్యాల జిల్లా రాయికల్ మండల అధ్యక్షులు గూగ్లావత్ చిరంజీవి ఎమ్మెల్సీ రాములు నాయక్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని కలిసి మండలంలో గిరిజనులకు కావలసిన వసతుల గురించి విన్నవించడం జరిగింది

రాయికల్ మండల కేంద్రంలో బంజారా ఆరాధ్య దైవం అయినటువంటి జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ దానితోపాటుగా మండలంలోని వడ్డే లింగాపూర్ లో మినీ గురుకుల పాఠశాల ఉంది విశాలమైన భవనం వసతులు కలిగి ఉన్న ఐదవ తరగతి వరకు పరిమితి ఉండడం ఇబ్బందికరంగా ఉంది పై స్థాయి తరగతులు ఇంటర్ వరకు పెంచాలని అన్ని వసతులు ఇక్కడ అనుగుణంగా ఉన్నాయని చెప్పడం జరిగింది



కచ్చితంగా రాబోవు రోజులలో మండల కేంద్రంలో జగదాంబ సేవలాల్ మహారాజ్ ఆలయం నిర్మిస్తాము మరియు మినీ గురుకుల పాఠశాలను ఇంటర్మీడియట్ పాఠశాల చేసే విధంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పడం జరిగింది దానితోపాటు గిరిజన మంత్రి ఉన్నటువంటి జిల్లాలో గురుకుల పాఠశాల పై చదువుకు లేకపోవడం బాధాకరం అని తెలుపుతూ మంత్రి కూడా దృష్టి పెట్టి దీన్ని వెంటనే నెరవేర్చే విధంగా ఆలోచన చేయాలని మండల అధ్యక్షులు చిరంజీవి నాయక్ కోరారు



## పేదల ఆరోగ్య భద్రతకు కూటమి అండగా ఎంపీ బస్తిపాటి నాగరాజు

### గోవర్ధనగిరి గ్రామానికి చెందిన శివశంకర్‌కు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా రూ.1.72 లక్షల ఆర్థిక సహాయం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 17)**

పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు స్పష్టం చేశారు. వెల్దుర్తి మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మిద్దె శివశంకర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని నగరంలోని తన కార్యాలయంలో ఆయన అందజేశారు.శివశంకర్ ఇటీవల కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఎంపీ నాగరాజును సంప్రదించగా, ఆయన సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయడం జరిగింది. ఈ దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం రూ.1,72,027 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేందుకు కృషి చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజుకు లబ్ధిదారుడు శివశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ పర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు వినతి పత్రం అందజేసిన పుంగనూరు నియోజకవర్గం ఎస్సీ విభాగ అధ్యక్షుడు



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 17 రిపబ్లిక్ న్యూస్** ఈమధ్య కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీల పై జరుగుతున్న దాడులపై జిల్లా మరియు రాష్ట్ర కమిటీలకు వినతి పత్రం అందజేసిన పుంగనూరు నియోజకవర్గ ఎస్సీ విభాగ అధ్యక్షుడు డి. రెడ్డప్ప. ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత వివిధ వర్గాల పై అనేక దాడులు జరుగుతున్నాయి. వారిలో ఎస్సీల పై అనేక దానం జరిగి వారిపై విచక్షణరహితంగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ఇటీవల పల్నాడు జిల్లాలో జరిగిన మండ సాల్మన్ హత్యతో రాష్ట్ర ప్రభుత్వం వైఖరి తేటతెల్లమైందని, ఇంత జరిగినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అయినా ఆరోపించారు. 80 ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీలపై జరిగే దాడులను ఆపాలని ఈరోజు మదనపల్లిలో అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ విభాగ ఉపాధ్యక్షులు ఎల్లప్ప, ఎం.సీతాపతి,మండల నాయకులు డిష్ సూరి,శెట్టిపేట శంకరప్ప,లక్ష్మీనారాయణ, తదితురులు పాల్గొన్నారు.

## మండా సాల్మన్ హత్యకు నిరసనగా వైయస్ఆర్సీపీ ఆందోళన

**కూటమి ప్రభుత్వ వైఖరితోనే దళిత కార్యకర్త హత్య -అంబేద్కర్ విగ్రహం వద్ద కర్నూలులో నిరసన**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 17)**
పల్నాడు జిల్లా పిన్నెల్లిలో దళిత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మండా సాల్మన్ హత్యకు కూటమి ప్రభుత్వ వైఖరే కారణమని ఆరోపిస్తూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు పాత బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘన నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, వైయస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై “రెడ్ బుక్ రాజ్యాంగం” అమలు చేస్తున్నారని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార బలంతో అక్రమ కేసులు, దాడులు, బెదిరింపులు పెరుగుతున్నాయని, ముఖ్యంగా దళితులపై జరుగుతున్న అణచివేత తీవ్ర ఆందోళనకరంగా మారిందని విమర్శించారు. మండా సాల్మన్ పాశవిక హత్య రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు.
హత్యకు బాధ్యులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి తో పాటు వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హక్కులకు విప్లవ శంఖం మోగాలి చైతన్యమే ఆయుధం కావాలి

### UTUC రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసులు.



**కర్నూలు ప్రతినిధి, జనవరి 17,(రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజున కర్నూల్ జిల్లా లో UTUC(యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) కరపత్రాలు విడుదల చేసి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేడు కార్మిక వర్గంపై ధమన కాండను జరుపుతున్నది నూతనంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొట్టాలని ప్రధాన అంశంగా తీసుకోవడం జరుగుతున్నది ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతనంగా నాలుగు లేబర్ కోడ్ కోడ్లోనే తీసుకురావడం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేటీకరించడం గ్రామీణ కూలీల ఉపాధి పై హామీ పథకాన్ని నిర్వేదం చేయటం లాంటి విధానాల పట్ల ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం అతి తొందర్లో ఉంది దేశంలో ఎన్నడూ లేనంతగా కార్మికులపై దాడి జరుగుతోంది దీనిని సైదాంతికంగా రాజకీయంగా భిన్న అభిప్రాయాలు ఉన్నప్పటికీ కార్మికుల హక్కులు కాపాడడం కోసం హక్కుల సాధనకై ఐక్య పోరాటాన్ని అన్ని సంఘాలతో కలిసి నిర్వహించాల్సి వస్తున్నది మోడీ సర్కార్ ప్రైవేటు కరణ విధానాలతో కార్మికులపై సరికొత్త దాడి జరుగుతోంది ఇటీవల పార్లమెంటులో నాలుగు లేబర్ కోడ్ ను అమలు చేసే అందుకు సిద్ధం కావడం జరుగుతుంది దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ పథకంలో పనిచేసే జీవిస్తున్న వారి జీవితాలను నిర్వీర్యం చేస్తున్నది లేబర్ కోడ్స్ కార్మికులకు పని గంటలు పెంచడం ఉద్యోగ భద్రతకు ముప్పు వేతనాల భేరసారాలలో మార్పులు ఇలా అనేక అంశాలు కార్మిక వర్గానికి అన్యాయం చేస్తూ అమలు చేస్తున్న లేబర్ కోర్సును తీవ్రంగా వ్యతిరేకించాల్సిన పరిస్థితి మన కార్మిక వర్గం పై ఉన్నది వ్యవసాయ కార్మికులకు ఉపాధి చట్టం లేకుండా చేయడానికి పథకం పేరు మార్చటం వాటి అంశాలను అనేకం స్కీముకు వ్యతిరేకంగా అమలు చేయడం వలన వ్యవసాయ కూలీలకు మరింత నష్టం కలిగే విధంగా స్కీములు తీసుకెళ్తున్నారు ఇటీవల కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో రెండు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాల్సిన సమయంలో కేవలం 66 వేల కోట్లు మాత్రమే కేటాయించారు కొత్త స్కీం ప్రకారం 120 రోజులు పని దినాలు 240 రోజులు వేతనం ఈ మాటలు చెప్పడం ఎవరిని మోసం చేయడానికి చేతలలో తక్కువ చెప్పడంలో ఎక్కువ ఉన్నది ఇప్పుడు పని చేస్తున్న కూలీలకు కూడా సక్రమంగా వేతనాలు అందడం లేదు ఈ స్కీమ్ ఎలా ముందుకు తీసుకెళ్తారు భవన నిర్మాణరంగం కార్మికులకు అనేక సంవత్సరాల పోరాటం ఫలితంగా వచ్చిన వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలను అబ్బులు కాకుండా ఉన్న బడ్జెట్ ని ప్రభుత్వం వాడేస్కొద్ది వచ్చిన కొత్త ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా సెక్స్ రూపంలో వస్తున్న రంగం జమ చేయడం లేదు 1200 కోట్లు జమ చేయాల్సి ఉన్నది దీనిని పక్కనపెట్టి ఇటీవల డిసెంబర్ 5వ తేదీ నూతనంగా 358 జీవో నువ్వు విడుదల చేసి దీని ప్రకారంగా కేవలం 5000 మందికి ట్రైనింగ్ ఇవ్వడానికి 90 కోట్ల రూపాయలు విడుదల చేసినట్టు ఈ స్కీములు కూడా నిర్వీర్యం చేయాలని భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా వచ్చే నెలలో జరిగే దేశ వ్యాపితసార్వత్రిక సమ్మె జరగబోతున్నది కార్మిక వర్గం దీన్ని ఛాలెంజ్గా తీసుకొని కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని మనం వెనక్కి తీసుకునే విధంగా ప్రతిఘటనగా ఉండాలని ఈ అంశాలపై హిందూపురంలో జరిగే రాష్ట్ర మహాసభలు లో చర్చించి భవిష్యత్తు పోరాటం రూపొందించుకోవాలని ఫిబ్రవరి 27 28 తేదీలలో జరిగే మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు కే సుబ్బరాయుడు స్థానిక కర్నూల్ జిల్లా నాయకులు అయ్యన్న సురేష్ ఆనంద్తదితరులు పాల్గొన్నారు

## అవుకు గ్రామ ప్రజలకు హెచ్చరిక జారీచేసిన ఎస్ఐ





**అవుకు జనవరి 17 రిపబ్లిక్ (న్యూస్)**అవుకు గ్రామంలో పర్యటించిన ఎస్సై అవుకు పట్టణంలోని మోటార్ సైకిళ్లు గాని ఇతర వాహనాలు గాని పార్కింగ్ అనుమతి లేని ప్రదేశాలలో పార్కు చేయరాదుఅదేవిధంగా రోడ్లపై ఎక్కడపడితే అక్కడ నీళ్లు చల్లడం చట్టానికి విరుద్ధమని ఎవరు కూడా నీళ్లని రోడ్లపై చల్లకూడదని తెలియజేశారు ఎవరైనా నిబంధనలు అతిక్రమించిన లేక ప్రజలకు ఇబ్బంది కలిగించిన పక్షంలో చట్టం ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి జరీమాన విధించబడును కాబట్టి ఎవరు కూడా ప్రజలకు ఎటువంటి ఆటకాలు కలిగించకుండా రోడ్లపై నీళ్లు పోయకుండా వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నో పార్కింగ్ ప్రదేశాలలో ఉంచకుండా పార్కింగ్ ప్రదేశాలలో ఉంచుకొని అందరూ పోలీస్ శాఖకు సహకరించాలని నిబంధనలు పాటించని ఎడల వాటిపై కఠిన చర్యలు తీసుకోన బడును అని అవుకు ఎస్సై జి అశోక్ తెలిపారు

## ఆర్టీసీ బస్సులను వినియోగించుకోండి

**కొత్త బస్సులకు మంత్రి అచ్చన్న ప్రారంభం**

శ్రీకాకుళం,జనవరి17:



ప్రజలు బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివఅద్ధి మత్స్యశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం టెక్కలిలో పోలీస్ స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులను పూజలు నిర్వహించిన అనంతరం జెండా ఊపి 7 బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ బస్సులు శ్రీకాకుళం-1, 2 టెక్కలి డిపోలకు చెందిన వివిధ రూట్లకు సర్వీసు అందిస్తాయన్నారు. టెక్కలి - శ్రీకాకుళం -అమలాపురం మార్గంలో ఒక కొత్త సూపర్ లగ్జరీ బస్సు, టెక్కలి - విశాఖపట్నం - ఇచ్ఛాపురం మార్గంలో ఒక కొత్త ఎక్స్ ప్రెస్, టెక్కలి, విశాఖపట్నం, ఇచ్ఛాపురం మార్గంలో ఒక కొత్త బస్సు, శ్రీకాకుళం, విజయవాడ మార్గంలో ఒక కొత్త సూపర్ లగ్జరీ బస్సు, శ్రీకాకుళం -విజయనగరం మార్గంలో ఒక ఎక్స్ ప్రెస్, శ్రీకాకుళం - బత్తిలి మార్గంలో ఒక అ÷-దదె ప్లలె వెలుగు, శ్రీకాకుళం ? విశాఖపట్టణం మార్గంలో ఒక అ÷-దదె అల్ట్రా డీలక్స్ బస్సులు ఆయా రూట్లలో ప్రజలకు సర్వీసులు అందిస్తాయన్నారు. ఇందులో మూడు బస్సులు అద్దెవని, నాలుగు బస్సులు ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు బస్సుల సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని సర్వీసులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బాగాది శేషగిరిరావు,పిసకాన అజరు కుమార్, కోల లవకుమార్, లాడి శ్రీనివాసరావు, హనుమంతు రామకఅష్ణ, కెల్లి శ్రీరాములు, ఆర్ఎం, శ్రీకాకుళం 1,2 టెక్కలి డిపోల మేనేజర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

-----------

## ప్రైవేట్ బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం


కర్నూలు,జనవరి17: ప్రైవేట్ బస్సుకు తృటిలో పెనుప్రమాదం తప్పిన ఘటన శనివారం కర్నూలు జిల్లా మంత్రాలయంలో జరిగింది. మంత్రాలయం నుండి బెంగళూరుకు వెళుతున్న కర్నాటక ప్రైవేట్ ట్రావెల్ బస్సులో పత్తికొండ పట్టణ సమీపంలోని ఉరుకుంద ఈరన్న స్వామి టెంపుల్ దగ్గర స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. స్థానిక వివరాల మేరకు బస్సు కెఎ 25 డి 4503 బస్సు డ్రైవర్ బస్సులో మంటలను ముందుగా గుర్తించి అప్రమత్తమై ప్రయాణికులను బస్సు నుండి దించేశారు. రేడియేటర్ దగ్గర విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు వ్యాపించాయని డ్రైవర్ చెబున్నారు. పత్తికొండ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

# మిలీనియం బాప్టిస్ట్ చర్చిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**చర్చ్ సిల్వర్ జూబ్లీ సందర్భంగా 500 మందికి వైద్య పరీక్షలు**









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 17)**
కల్లూరు మండలం 29వ వార్డు సమీపంలోని ఉద్యోగ్ నగర్ లో గల మిలీనియం బాప్టిస్ట్ చర్చి 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా విజయ హాస్పిటల్, కర్నూలు వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తనయుడు గౌరు జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నియోజకవర్గంలో ఉచిత వైద్య శిబిరాలు, వైద్య సేవలను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.
అనంతరం 29వ వార్డు టీడీపీ ఇన్చార్జి, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గౌరు కుటుంబంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, వారి సహకారానికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. క్షేత్రస్థాయిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి తనకు తానే సాటి అంటూ ప్రశంసించారు.
ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, గుండె సంబంధిత వ్యాధులను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించారు.
ఈ సందర్భంగా క్రీస్తు రత్న, సేవ విభూషణ్, రెవరెండ్ డాక్టర్ కేజే విజయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. గుండె మనిషి శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవమని, దాన్ని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.
ఈ శిబిరంలో సుమారు రూ.5,000 విలువైన ఈసీజీ, టూ-డీ ఎకో, ఫండస్ కాపీ, బీపీ, షుగర్, లిపిడ్ ప్రొఫైల్, రాండమ్ టెస్టులు, డాక్టర్ కన్సల్టెన్సీ వంటి అన్ని పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ 27వ వార్డు ఇన్చార్జి మధు, సీనియర్ నాయకులు పుల్లయ్య గౌడ్, రామకృష్ణ, నాగ మద్దిలేటి, శ్రీనివాస్ రెడ్డి, ఆటో భాస్కర్ రెడ్డి, మదర్ థెరిసా ఇంటిగ్రేటెడ్ నేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ ఎల్.డి.మణి, ప్రముఖ వైద్యులు డాక్టర్ పి.రోహిత్ రాఘవేంద్ర కుమార్, డాక్టర్ టి.విజయ కృష్ణారెడ్డి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ ఏ.కరుణమ్మ, డాక్టర్ అమిత్ రాజ్, డాక్టర్ సుజాత ఇమ్మానియేలు, బొగ్గుల జాన్, డాక్టర్ విజయకుమార్, మణి మంజుల, మనోజ్ దేవసుదన్, అనూక్ దేవ సృజన్, హాస్పిటల్ సిబ్బంది మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కుర్ని కులస్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు

## --జాతరలో ఎలాంటి వసూలు చేయలేదు



**ఎమ్మిగనూరు, జనవరి, 17,(రిపబ్లిక్ న్యూస్):**
అవగాహన లేకుండా ధర్నా పైన భక్తులకు, పుర ప్రజలకు, మీడియా మిత్రులకు వివరణ

గత 12 సంవత్సరాల నుండి తీరుబజార్లోని జాతర సమయంలో వెలిసే తాత్కాలిక దుకాణాలకు ఒక్క రూపాయి కూడా పెంచలేదు కేవలం గాజుల అంగడి వాళ్లు కోరగా స్వచ్ఛందంగా 3 సార్లు పెంచడం జరిగినది. మధ్య అంగళ్ళ వాళ్ళు ఇంతవరకు రూపాయి కూడా పెంచడానికి కూడా ఒప్పుకోలేదు.కరోనా మరియు వ్యాపారాలు లేవు అని సాకులు చెబుతున్నారు. పెంచుతామన్న వాళ్ళను కూడా పెంచుకోకుండా కొంతమంది అడ్డుపడుతూ పెంచలేదు.

కానీ తేరు మేటిదారులైన ముత్తయిదు కొడుకులు, చిన్న భజంత్రీలు, పెద్ద భజంత్రీలు, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి ,వడ్డేవర్లు తేరు డెకరేషన్ కు, దేవాలయం కు రంగు వేయ వారు,విద్యుత్ అలంకరణ చేయు వారికి, మైక్ సెట్ వారికి, బారికెట్స్ ఏర్పాటు వారికి, తలారి, మొదలగు ఆయకట్టుదారులకు 12 సంవత్సరాలలో 4 సార్లు పెంచడం జరిగినది. కానీ ఆ భారాన్ని కూడా భరిస్తూ వస్తున్నాము. ఈ సంవత్సరము జాతర ఖర్చులు స్వంతంగా దాదాపు 10 లక్షల వరకు మేము ఖర్చులకు మేటిదారులకు ఇవ్వడం జరిగినది. ఇప్పటివరకు మా సొంత డబ్బులను ఒక రూపాయి కూడా పొందలేదు.

గత సంవత్సరము జాతర బాకీ 1,25,000 లోటుగా ఉంది. ఈ విధంగా 12 సంవత్సరాలుగా చాలా బాకీ ఉంది కానీ దాన్ని ఎవరిని అడగలేదు.

ఈ సంవత్సరము మేటిదారులకు పెంచినందుకు మళ్లీ ఎక్కువ లోటు ఉంటుందని అంచనా వేసి మధ్య అంగళ్ళ వాళ్లని 2 సార్లు పిలవడం జరిగినది. వ్యాపారము రద్దీగా ఉందని రావడంలేదని తెలిపినారు.

జాతర జరిగిన వారం రోజులకు చందాకు ఒక్క సారి వెళ్లి 5,25,300/

రసీదు తో తీసుకుని బ్యాంకులో జమ చేయడం జరిగినది.

ఇంకా స్వీట్ స్టాల్ వాళ్లు, గాజుల వాళ్ళు లెక్కలు తీసుకుని బ్యాంకులో వేసిన తర్వాత మా అమౌంటును తీసుకోవడం జరుగుతుంది.

ఈ విధంగా స్వామివారి జాతరను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో కులమత ప్రసక్తి లేకుండా జరిపే జాతరను అప్రతిష్టపాలు చేయాలని కొంతమంది అవగాహన లేకుండా అపనిందలు వేస్తూ ధర్నాలు చేస్తూ నోరు పారేసుకుంటు ,కుర్ని కులస్తులైన మాలో మాకే విభేదాలు సృష్టిస్తూ మా కుర్నీ కులస్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు, అవసరమైతే కుర్నీ దైవచార సంఘాన్ని కూడా మేము నడపగలము.

ఇకపై ఎలాంటినిందా ఆరోపణలపై స్పందించాము అన్నారు. ఈ కార్యక్రమం లో

రథోత్సవ సంఘము,

కుర్ని బహుత్తమ దైవచార సంఘము,

ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్స్,

కుర్ని కుల బాంధవులు,

మాచాని శివశంకర్, జగదీష్, శ్రీకాంత్ ,పవన్ కుమార్ ,మురళీధర్, హనుమేష్, హరి శేఖర్, శివకేశవ ,అనుప్రసాద్, హనుమేష్, ఎంవి వెంకటేశప్పరాజు, ఎంబి మహేష్, రాఘవేంద్ర,రవితేజ, డాక్టర్ మహేష్, మారుతి, చంద్రశేఖర్, శంకర్, సోమేశ్, వెంకటేష్ ,శ్యామ్, జగన్నాథ్, నాగరాజు, సత్యనారాయణ, ప్రసాద్, గడిగే డాక్టర్ బాబు, శ్రీకాంత్, ఉపేంద్ర, మోహన్, కామర్ది మిన్నప్ప, రాజశేఖర్, మోనె ముని రెడ్డి, రాము, కుమార్, ఖడ్గ వీరా, లోకప్ప, కె సత్య, నీలకంఠ, లక్ష్మయ్య, బండా సిద్ధప్ప,

# ఏప్రిల్ కోటా సేవల విడుదలకు రంగం సిద్ధం

## 19న విడుదల చేయనున్న టిటిడి



తిరుమల,జనవరి17: భక్తుల సౌకర్యార్థం 2026 ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన టికెట్లను ఈ నెల 19న ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఎలక్ట్రానిక్ లక్కీడిప్ రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 21న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ-టికెట్లు పొందిన వారు జనవరి 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి.

22న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా, సాలకట్ల తెప్పోత్సవాలు, సాలకట్ల వసంతోత్సవాల టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అ÷-దదె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు. మార్చి నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను ఈనెల 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. భక్తులు వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలని తితిదే అధికారులు సూచించారు.

# గుజరాత్‌లో మారుతి సుజుకీ భారీ పెట్టుబడి

## రూ.35 వేల కోట్లతో కొత్త కార్ల తయారీ పరిశ్రమ



గాంధీనగర్,జనవరి17::ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ గుజరాత్‌లో మరో ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. ఖోరజ్ వద్ద రూ.35 వేల కోట్ల వ్యయంతో కొత్త కార్ల తయారీ పరిశ్రమను నెలకొల్పనుంది. ఏటా 10 లక్షల కార్ల తయారీ లక్ష్యంగా ఏర్పాటువుతున్న ఈ ప్లాంట్ ద్వారా 12 వేలమందికి నేరుగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇందుకోసం గుజరాత్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 1750 ఎకరాలను మారుతీ సుజుకీకి కేటాయించింది.

గాంధీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ఎండీ హితాచీ తకేయూచీ పెట్టుబడుల ధ్రువీకరణ పత్రాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌కు అందజేశారు. భారత ఆటోమొబైల్ హబ్స్‌లో గుజరాత్ ఒకటిగా నిలిచిందని, ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని సీఎం 'ఎక్స్' వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారత్-జపాన్ భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం హర్ష్ సంఘ్వీ, మారుతీ సుజుకీ ప్రతినిధులు పాల్గొన్నారు. 1983లో మారుతీ సుజుకీ దేశీయంగా తన కార్యకలాపాలను ప్రారంభించింది. హరియాణాలోని గురుగ్రామ్‌లో తొలి ఎ÷-లాంట్‌ను నెలకొల్పింది. తర్వాత తన ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకుంటూ వచ్చింది. గుజరాత్‌లో ఇది వరకే ఒక ఎ÷-లాంట్ నెలకొల్పిన ఆ కంపెనీ.. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా కార్ల తయారీని చేపట్టేందుకు కొత్త ఎ÷-లాంట్ ఏర్పాటుకు పూనుకుంది. ఏటా 40 లక్షల కార్ల తయారీని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం 17 మోడళ్లను 650 రకాల వేరియంట్లను మారుతీ దేశ, విదేశీ మార్కెట్లలో విక్రయిస్తోంది. 2025లో 22.55 లక్షల కార్లను మారుతీ ఉత్పత్తి చేసింది.

# సాల్మన్ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## రెడ్ బుక్ అంటే హత్యలు చేయడమేనా.. సాకే హరి



**అనంతపురం క్రైమ్, జనవరి 15, (రిపబ్లిక్ న్యూస్):**
దళిత మందా సాల్మన్ హత్యకు పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మంద సాల్మన్ దారుణ హత్యను ఖండిస్తూ కొవ్వొత్తులు వెలిగించి మోకాళ్ళ మీద కూర్చొని కుల,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా గురుజాల నియోజకవర్గం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన దళిత మంద సాల్మన్ ను టిడిపికి చెందినవారు అత్యంత కిరాతకంగా దాడి చేసి చంపారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పిన్నెల్లి గ్రామ దళితులకు రక్షణ లేదని వందలాది కుటుంబాలు ఇతర గ్రామాల్లో దాచుకొని భయభ్రాంతులతో బతుకుతు న్నారన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగమంటే దళితులను గ్రామాలు వదిలిపోయేలా చేస్తూ కనిపించిన వారిని దారుణంగా చంపడమేనని ప్రశ్నించారు.సాల్మన్ పై ఇనుప రాడ్లతో దాడి జరిగి ప్రాణాపాయస్థితిలో ఉన్న అతనిపైనే కేసు నమోదు చేయడం విడ్డూరమన్నారు.దళితులపై జరుగుతున్న దారుణాలన్ని స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కను సన్నల్లోనే జరుగుతున్నాయని అధికారాన్ని అడ్డం పెట్టుకొని బరితెగించి దాడులు చేయించడం మంచి పద్ధతి కాదన్నారు.మంద సాల్మన్ దారుణ హత్యకు ప్రోత్సహించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, నిందితులను కాపాడాలని చూస్తున్న సీఐలపై హత్య కేసు నమోదు చేయాలన్నారు.ఘోరంగా హత్య గావించబడ్డ మంద సాల్మన్ మృతదేహాన్ని బంధువులు,దళితులను కడచూపు చూడనీయకుండా అంక్షలు పెట్టి కర్కశత్వాన్ని చాటుకున్నారని ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి దళిత, గిరిజనులపై విచ్చలవిడిగా దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెట్రేగిపోతున్నాయని వాటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బేడ బుడగ జంగం రాష్ట్ర కార్యదర్శి శిరిషాల అంజి.పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు.మానవ హక్కుల పరిరక్షణ వేదిక టివి రెడ్డి.జేఏసీ నాయకులు రామకృష్ణ, నారాయణస్వామి, ఈశ్వరయ్య, రామాంజనేయులు, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటి అక్రమాలు .. దౌర్జన్యాలు

## భూకబ్జాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి -సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో నిరసన










**అనంతపురం క్రైమ్, జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అక్రమాలు, దౌర్జన్యాలు, భూకబ్జాలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ అనంతపురం నగర సమితి ఆధ్వర్యంలో, నగర సహాయ కార్యదర్శి బి. రమణ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు.

### నిత్య వసూళ్లతో అవినీతికి కేంద్రంగా మార్పు

ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి పలువురు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని, 2024 శాసనసభ ఎన్నికల్లో దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. ఆయన వ్యక్తిగతంగా ప్రజలకు పెద్దగా పరిచయం లేకపోయినప్పటికీ, తెలుగుదేశం పార్టీపై, ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారిపై ఉన్న విశ్వాసంతో ప్రజలు ఆయనకు మద్దతు ఇచ్చి గెలిపించారని గుర్తు చేశారు. అయితే ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు ఆయన ప్రవర్తన ప్రజలను తీవ్రంగా నిరాశపరిచేలా ఉందన్నారు.రోజూ దౌర్జన్యాలు, భూకబ్జాలు, బెదిరింపులు, నిత్య వసూళ్లతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అవినీతికి కేంద్రంగా మార్చారని ప్రజలు ఆరోపిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులకంటే రౌడీషీటర్లు, హత్యలుదోపిడీలకు పాల్పడిన నేరచరిత్ర కలిగిన వ్యక్తులే తిరుగుతూ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, దీనివల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

### గంగారాం ద్వారా మాఫియా తరహా పాలన

తన బినామీ గంగారాం ద్వారా మాఫియా తరహా పాలనను అమలు చేస్తున్నారని విమర్శించారు. అలెగ్జాండర్ హోటల్ మేనేజర్ ఉచితంగా గదులు ఇవ్వలేదన్న కారణంతో దాడి చేయడం, కళ్యాణదుర్గం రోడ్డులోని శ్రీ సాగర్ బార్‌పై స్వయంగా ఎమ్మెల్యే దాడి చేసి సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు.అదేవిధంగా జనశక్తినగర్‌లో మగ్బూల్ బాషాకు చెందిన 9.5 సెంట్ల స్థలం, సోమనాథనగర్‌లో బుడబుడకల వారికి చెందిన 3.5 ఎకరాల భూమి, జడ్జి రామచంద్ర గారికి చెందిన 2 ఎకరాల భూమి, రిటైర్డ్ తహసీల్దార్ పగడాల మల్లికార్జునకు చెందిన 10 సెంట్ల స్థలం, సవేరా హాస్పిటల్ యాజమాన్యాన్ని బెదిరించి డబ్బులు వసూలు చేయడం, బస్సుల పుల్లన్నకు చెందిన 80 సెంట్ల భూమి, బళ్లారి బైపాస్‌లో బ్రాహ్మణులకు చెందిన 28 సెంట్లు, రాజీవ్ కాలనీలో 2.5 ఎకరాల భూమి, నారాయణపురంలో స్వప్న కుటుంబీకుల 43 సెంట్ల స్థలం, మరణించిన పెద్ద నారప్ప భూమిని అక్రమంగా అనుచరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించడం వంటి అనేక భూకబ్జాలు జరిగాయని పేర్కొన్నారు.శారదా నగర్‌లో గత 33 ఏళ్లుగా నివసిస్తున్న బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కనకదుర్గమ్మ రోడ్డు ప్రమాదంలో మరణించిన అనంతరం, జీపీఏ ఉందని చెప్పి ఆ ఇంటిని కబ్జా చేసి, సీసీ కెమెరాలు పగలగొట్టి కుటుంబ సభ్యులపై దాడి చేసిన ఘటన అత్యంత అమానుషమని అన్నారు. అలాగే అష్ట హాస్పిటల్‌కు చెందిన విలువైన భూమిపై నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకుని, బలవంతంగా ప్రవేశించి సిబ్బందిపై దాడి చేసి తాళాలు వేసిన ఘటన కూడా జరిగిందన్నారు."ప్రజల మానప్రాణాలు, ఆస్తులు కాపాడతాను" అని చెప్పిన ఎమ్మెల్యే గత 20 నెలలుగా నగరంలో వరుస కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

### ఎగ్జిబిషన్ ఫకృద్దీన్‌పై దాడులు చేసి 20 లక్షల డిమాండ్

సాక్షి కార్యాలయం వద్ద భూమి, కృష్ణ స్కూల్ యాజమాన్య భూమి, సాయినగర్‌లోని ఆశ్రా ఐ క్లినిక్ షాపును డబుల్ రిజిస్ట్రేషన్ చేయించి దౌర్జన్యంగా తాళాలు వేయడం ఇందుకు నిదర్శనాలన్నారు.రుద్రంపేట బైపాస్‌లో ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఫకృద్దీన్‌పై దాడులు చేసి 20 లక్షల రూపాయలు ఇవ్వాలని బెదిరించడమే కాకుండా, నంబూరి వైన్స్ యజమాని వెంకటరమణను కూడా డబ్బులు లేదా షాపులో భాగస్వామ్యం ఇవ్వాలని బెదిరించిన విషయాన్ని బాధితులు స్వయంగా మీడియా ముందుకు వచ్చి వెల్లడించారని తెలిపారు.ఇన్ని ఘటనలు జరుగుతున్నప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని, ప్రజల ప్రాణాలుఆస్తులు రక్షించాల్సిన బాధ్యత పోలీస్ శాఖదేనని స్పష్టం చేశారు. అందువల్ల అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భూకబ్జా ముఠాపై ఉక్కుపాదం మోపాలని, రౌడీ మూకలను జిల్లా బహిష్కరణ చేయాలని సీపీఐ అనంతపురం నగర సమితి డిమాండ్ చేస్తోంది.ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి తమ నిరసనను తెలియజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మావతమ్మ, కా లింగమయ్య, సంతోష్ కుమార్, కుళ్లాయి స్వామి, నగర సహాయ కార్యదర్శి వి. కృష్ణుడు, అలీ పీరా, ఎల్లుట్ల నారాయణస్వామి, రామాంజనేయులు, రాజు, శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి, అలాగే ఉమా మహేష్, మంజునాథ్, ఆనంద్, శ్రీనివాసు, యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అనేక దేశాల్లో అస్థిరతలకు కుట్రలు

**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రపంచంపై పెత్తనం సాగించాలన్న ట్రంప్ రాజ్యకాంక్ష కారణంగా అనేక దేశాల్లో అస్థిరత నెలకొంటోంది. అయితే సుంకాలు లేదంటే బెదరింపులు..మరీ అయితే దాడులు అన్న మంత్రాన్ని ఎంచుకున్న ట్రంప్ రంపం కోతలు పెడుతున్నారు. అనేక దేశాలు ఇప్పుడు ట్రంప్ గుప్పిట్లో ఇరుక్కున్నాయి. పైకి తీయగా మాట్లాడుతూ..తన ధృతరాష్ట్ర కౌగిలిని బిగిస్తున్నారు. వెనిజులా తరవాత ఇరాన్‌లో అదే తరహా సన్నాహాలకు దిగినా ఎందుకనో వెనకడుగు వేశారు. అమెరికా సిఐఎ ఇప్పుడు ప్రపంచంలో చిచ్చు పెట్టే పనిలో ఉంది. శ్రీలంక,బంగ్లాదేశ్,నేపాల్, ఇరాన్, ఇరాక్, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక దేశాల్లో అంతర్గత కలహాలకు ఆజ్యం పోస్తోంది. భారత్‌ను దెబ్బతీసేందుకు నానారకాల గడ్డీ కరిచింది. సిఐఎ గుప్పిట తెలియ కుండానే పడ్డ ఎందరో తమ దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. అందులో భారత్‌లోని కొందరు నేతలు కూడా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఎందుకంటే కొంతకాలంగా భారత్‌లో అస్థిరతకు అనేక రకాల ప్రయత్నాలు సాగాయి. మణిపూర్ అల్లర్లు, రైతుల ఆందోళనలు, సర్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, బంగ్లాను ఎగదోయడం, పాక్‌కు పాలుపోసి పెంచడం వంటివన్నీ భారత్‌లో అస్థిరతకు కారణాలుగా చూడాలి. తాజాగా ఇరాన్‌లో సాగుతున్న ఆందోళనలను అమెరికా ఎగదోస్తోంది. అక్కడి ప్రజల్లో విషం నిండానికి ప్రయత్నం చేస్తోంది. అయితే ఇరాన్‌పై సైనిక చర్య తప్పదంటూ ఇటీవల వరుస హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి వెనక్కి తగ్గినట్టే కనిపిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేపట్టిన నిరసనకారుల అణచివేత విషయంలో టెహ్రాన్ మొత్తబడినట్లు



కనిపిస్తోందని పేర్కొన్న ఆయన.. సమీప భవిష్యత్తులో ఆ దేశంపై దాడి చేయబోమన్న సంకేతాలిచ్చారు. దనీఇకి కూడా కారణం లేకపోలేదు. ఇరాన్‌పై దాడులకు దిగితే ఆ దేశంలో అనిశ్చితి మరింత పెరిగే ముప్పుండటంతో పాటు అది దీర్ఘకాలిక యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వచ్చాయి. అలాగే ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలు ఉండటం క ఊడా అమెరికా గమనించి ఉంటుంది. పరిమిత స్థాయి సైనిక చర్యతో ఆగిపోకుండా దీర్ఘకాలం పాటు దాడులు కొనసాగించక తప్పని పరిస్థితులు నెలకొంటే కొత్త తలనొప్పులు రావచ్చని ట్రంప్‌కు సలహాలు అందాయని అంటున్నారు. అందుకే సైనిక చర్యపై ట్రంప్ నిర్ణయం మార్పునకు కారణమైనట్లు తెలుస్తోంది. నిరసనకారులపై ఉక్కుపాదం మోపితే ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ పదేపదే హెచ్చరించాక కొంత తగ్గారని గమనించాలి. 24 గంటల్లోనే టెహ్రాన్‌పై వాషింగ్టన్ సైనిక చర్యకు దిగడం ఖాయమనీ అంతా అనుకున్నారు. పశ్చిమాసియాలోని పలు వైమానిక స్థావరాల నుంచి అమెరికా హడావుడిగా తన బలగాలను కొంతమేర ఉపసంహరించుకోవడంతో సైనిక చర్య తప్పదన్న వార్తలకు బలాన్నిచ్చాయి. అయితే ట్రంప్ కొంత తెలివిని ప్రదర్శించారనే అనుకోవాలి. అందుకే ప్రస్తుతానికి సైనిక చర్య ప్రయత్నాలు నిలిచిపోయినట్టే కనిపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో చురుగ్గా పాల్గొన్న ఎర్ఫాన్ సొల్తానీ అనే 26 ఏళ్ల యువకుడికి ఈ నెల 14న మరణశిక్ష అమలు చేయాలని ఇరాన్ తొలుత భావించింది. కానీ చివరి నిమిషాల్లో ఆ శిక్ష అమలును నిలిపివేసింది. సైనిక చర్యపై ట్రంప్ వెనక్కి తగ్గడానికి ఇది బాగా ఉపయోగపడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో ట్రంప్ వెనక్కు తగ్గడానికి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు కూడా ఓ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇరాన్ అంత తేలికగా తలొగ్గబోదని ట్రంప్‌నకు నెతన్యాహు హితబోధ చ ఏసి ఉంటారని కూడా అంటున్నారు. గతంలో టెహ్రాన్‌పై సైనిక చర్యను కోరిన నెతన్యాహుయే ఇప్పుడు దాడులు వద్దని స్వయంగా చెప్పడం ట్రంప్‌ను పునరాలోచనలో పడేసి ఉంటుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. గల్ఫ్‌లో అమెరికా మిత్రదేశాలైన సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ వంటి దేశాలతో పాటు ఈజిప్ట కూడా సైనిక చర్య నివారణకు ట్రంప్‌తో ముమ్మరంగా దౌత్య ప్రయత్నాలు చేశాయి. ఇరాన్‌పై దాడులు ప్రాంతీయంగా యుద్ధమేఘాలకు కారణమవుతాయని, దానివల్ల అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుదుపులకు లోనవుతుందని సూచించాయి. అయితే ఇరాన్‌లో నిరసనకారులపై హత్యాకాండను ఆపడమే తన ప్రాథమిక లక్ష్యమని ఆయా దేశాల అధికారులతో ట్రంప్ తెలిపారు. టెహ్రాన్ ఆ దిశగా సంకేతాలిస్తే సైనిక చర్యకు దిగబోనని స్పష్టం చేశారు. ఆపై కొన్ని గంటలకే ఎర్ఫాన్ సొల్తానీ మరణశిక్షను టెహ్రాన్ నిలిపివేయడం, 'ఇది శుభవార్త.. ఇదే కొనసాగుతుందని ఆశిస్తున్నా' అంటూ అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యలు చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిరసనకారుల మరణశిక్షలను నిలిపివేసినందుకు ఇరాన్‌కు ట్రంప్ కృతజ్ఞతలు తెలపడం గమనార్హం. ఇదిలావుంటే ఇరాన్ అత్యంత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆర్థిక కష్టాలపై ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా విస్తరించి, సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖామెనీ అధికారానికి నిరంతర సవాలుగా మారింది. హింస పెరుగుతున్న వేళ, ఉరిశిక్షల బెదిరింపులు, దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ నిలిపివేత, అలాగే ముఖ్యంగా అమెరికా వంటి విదేశీ శక్తుల జోక్యం...ఇరాన్ అంతర్గత కలకలిని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల సంస్థలు పరిస్థితులు వేగంగా క్షీణిస్తున్నాయని హెచ్చరిస్తున్నాయి. సంపూర్ణ ఇంటర్నెట్ బ్లాక్‌ఔట్ కారణంగా హత్యలు, అరెస్టులపై ఖచ్చితమైన సమాచారం అందడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే ఇరాన్‌లోని 31 ప్రావిన్సులన్నింటిలోనూ నిరసనలు చెలరేగాయి. 180కు పైగా నగరాల్లో వందలాది ప్రదర్శనలు నమోదయ్యాయి. ఇటీవలి వారాల్లో కనీసం 850 మంది మరణించారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని హక్కుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. బ్లాక్‌ఔట్ వల్ల కుటుంబాలు పరస్పరం సంబంధాలు కోల్పోయాయి. ఇదంతా జరుగుతుండగానే భద్రతా బలగాలు తమ దమన చర్యలను మరింత కఠినతరం చేశాయి. తాజా నిరసనలకు కారణం ఆర్థిక పతనం ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. ఇరానియన్ రియాల్ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పడిపోయింది. ద్రవ్యోల్బణం సుమారు 40 శాతానికి చేరింది. ఆహారం, ఇంధన ధరలు ఆకాశాన్నంటాయి. పెట్రోల్ ధరల పెంపు, చాలా వస్తువులపై సబ్సిడీ మారకపు రేట్ల రద్దు ఇవన్నీ అనేక కుటుంబాలను అంచుల దాకా నెట్టాయి. అయితే నిరసనలు త్వరలోనే ఆర్థిక అంశాలను దాటి, రాజకీయ దమనంపై ఉన్న కోపాన్ని ప్రతిబింబించాయి. నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘర్షణాత్మక ధోరణి అవలంబించారు. నిరసనలు కొనసాగించాలని ఇరానీయులను ప్రోత్సహిస్తూ వచ్చారు. మొత్తంగా ట్రంప్ వెనక్కి తగ్గినా ఇరాన్ తాజా పరిస్తితులు దారికి వస్తాయా అన్నది అనుమానమే. ఛాందసవాద పాలన కారణంగా ప్రజలు నలగి పోతున్నారు. దీనినుంచి బయటపడే మార్గాలను ఇరాన్ ఆలోచించాల్సి ఉంది.

## భారత్ హెచ్చరికతో స్వదేశానికి పౌరులు

### ఇరాన్‌లో అస్థిర పరిస్థితులు -రెండు విమానాల్లో పలువురి రాక

**న్యూఢిల్లీ,జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిరసనల కారణంగా ఇప్పటివరకు సుమారు రెండు వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత త్వరగా ఇండియాకు వచ్చేయాలని సూచించింది. శుక్రవారం రాత్రి రెండు కమర్షియల్ విమానాలు భారతీయులతో ఢిల్లీ చేరుకున్నాయి. అయితే.. అవి రెండూ రెగ్యులర్ విమానాలే. భారతీయులను ఇరాన్ నుంచి ఇండియాకు తరలించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విమానాలు కాదు. ఇక.. భారత ప్రభుత్వం అక్కడి పరిస్థితులను బట్టి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ఉద్రిక్త



పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసరమైతే తప్ప ఇరాన్‌కు ప్రయాణించవద్దని భారతీయులను హెచ్చరించింది. ఇరాన్ ఎయిర్ స్పేస్ తాత్కాలికంగా మూసివేయడంతో జనవరి 15 నుంచి రెండు దేశాల మధ్య పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇప్పుడిప్పుడే ఎయిర్ స్పేస్ పరిస్థితులు సాధారణ స్థితిలోకి వస్తున్నాయి. దీంతో భారతీయులు అక్కడి నుంచి ఇండియాకు వచ్చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం తమకు ఎంతో సాయం చేసిందని అంటున్నారు. శుక్రవారం రాత్రి ఇండియాకు చేరుకున్న ఓ ఎంబీబీఎస్ విద్యార్థిని మీడియాతో మాట్లాడుతూ.. 'నేను నిరసనల గురించి విన్నాను. కానీ, నేరుగా చూడలేదు. అక్కడ ఇంటర్‌నెట్ కూడా లేదు' అని చెప్పుకొచ్చారు. మరో వ్యక్తి స్పందిస్తూ.. 'మేము బయటకు వెళ్లినపుడు నిరసనకారులు కారుకు అడ్డంగా వచ్చారు. కొంచెం ఇబ్బంది పెట్టారు. అక్కడ ఇంటర్‌నెట్ కూడా లేదు. ఆ కారణంతో ఇండియాలోని మా కుటుంబాలకు విషయం చెప్పలేకపోయాం. ఆఖరికి ఇండియన్ ఎంబసీని కూడా సంప్రదించలేకపోయాం' అని వాపోయారు. ఓ ఇంజనీర్ మాట్లాడుతూ.. 'ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి. నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయి' అని అన్నారు.

## బృహన్ ముంబైలో బిజెపి కూటమి గెలుపు

### ఉద్ధవ్ థాక్రేకు ప్రజలు గుణపాఠం చెప్పారు

### నటి, ఎంపి కంగనా రనౌత్ వ్యాఖ్యలు

ముంబై,**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):** బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌లో దాదాపు 25 ఏళ్ల తర్వాత ఉమ్మడి శివసేన ఆధిపత్యానికి గండిగొట్టి బీజేపీ, శివసేన మహాయుతి కూటమి ఘనవిజయం సాధించడంపై బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్ సంతోషం వ్యక్తం చేశారు. ఇది తమ అందరికీ గొప్ప విజయమని అన్నారు. బీఎంసీ ఎన్నికల్లో సాధించిన చారిత్రక విజయానికి ప్రధాని నరేంద్ర మోదీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, పార్టీ నేతలు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారామె. ఇదే సమయంలో గతంలో ముంబైలోని తన ఆఫీసు కూల్చివేత ఘటనను గుర్తు చేసుకుంటూ ఉద్ధవ్ థాక్రే పార్టీపై విమర్శలు గుప్పించారు. గతంలో నన్ను వేధించిన వారిని, నా ఇంటిని కూల్చేసిన వారిని, మహారాష్ట్ర నుంచి వెళ్లిపోవాలని బెదిరించిన వారిని ఇప్పుడు రాష్ట్రమే వదిలేసింది. మహిళా విద్వేషులు, బంధుప్రీతి మాఫియాకు ప్రజలు సరైన చోటు చూపించారు' అని కంగనా రనౌత్ విమర్శించారు. బాంద్రాలోని కంగనా రనౌత్ కార్యాలయంపై కొంత భాగాన్ని 2020లో బీఎంసీ అధికారులు నిబంధనల పేరుతో కూల్చేశారు. దీనిపై ముంబై కోర్టును కంగన ఆశ్రయించడంతో బీఎంసీ చర్యను కోర్టు తప్పుపట్టింది. కూల్చివేతలను ఆపాలని, ఆమెకు జరిగిన నష్టాన్ని పూడ్చాలని ఆదేశించింది. మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 2,869 స్థానాలకు గానూ 1,372 స్థానాలను బీజేపీ సారథ్యంలోని మహాయుతి గెలుచుకుంది. బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌నూ కైవసం చేసుకుంది. బీఎంసీలోని 227 వార్డులకు మెజారిటీ మార్క్ 114 కాగా.. బీజేపీ-శివసేన కూటమి మెజారిటీ మార్కును దక్కించుకుంది.

## అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### కారు పల్టీలు కొట్టడంతో ఇద్దరు టీచర్ల మృతి

### మరో ముగ్గురు టీచర్లకు తీవ్ర గాయాలు

**సూర్యాపేట,జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు. మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులున్న కారు.. స్కూల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం.. శనివారం స్కూళ్లు తెరుచుకోవడంతో రోజువారీ విధుల్లో భాగంగా నల్గొండ నుంచి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలోని ప్రభుత్వ పాఠశాలకు కారులో బయలుదేరారు. అయితే..



అర్వపల్లి వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి పల్టీలు కొట్టి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు ఉపాధ్యాయుల్లో కస్తూర్బా గాంధీ ఏఎస్‌వో కల్పన అక్కడికక్కడే మృతి చెందారు. హెడ్‌మాస్టర్ గీత పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ఆమె ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన మిగిలిన ముగ్గురు ఉపాధ్యాయులు ప్రస్తుతం.. సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే.. డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం శనివారం నుంచి పాఠశాలలు ప్రారంభం కావడంతో తుంగతుర్తిలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఓ కారులో తుంగతుర్తికి వెళ్తున్నారు. ఈ క్రమంలో అరవపల్లి వద్ద కారు అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తుంగతుర్తి కస్తూర్బా విద్యాలయంలో ఎస్వోగా పనిచేస్తున్న కల్పన (40) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న గీతకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో తుదిశ్వాస విడిచారు. డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులకు గాయాలు కావడంతో 108లో సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు.

## నంద్యాలలో దారుణ ఘటన

### పిల్లలకు విషమిచ్చి తల్లి ఉరేసుకుని ఆత్మహత్య


నంద్యాల,**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎన్ జి ఓ కాలనీ లలిత నగర్ లో శనివారం దారుణం జరిగింది. తన పిల్లలకు విషాన్ని ఇచ్చి తల్లి ఉరేసుకొని మరణించింది. టూ టౌన్ సిఐ తెలిపిన వివరాల ప్రకారం సుధా మల్లికా (26), ఉదయ్ లకు ఐదు ఏళ్ల కిందట వివాహం అయింది. వీరు గత కొంత కాలంగా లలిత నగర్ లో నివాసముంటున్నారు. వీరికి 5 ఏళ్ల బాబు, 6 నెలల పాప ఉన్నారు. ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తల్లి ఉరేసుకొని మరణించింది. మల్లికా మృతికి కుటుంబ కలహాలే కారణంగా ప్రాథమిక విచారణలో తేలినట్లు సిఐ తెలిపారు. ఆమెది హత్యనా.. లేక ఆత్మహత్యనా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సిఐ చెప్పారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని సమగ్ర విచారణ చేస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా ? తమ అమ్మాయిని అత్తా ఆడపడుచులు, భర్త కలిసి కొట్టి చంపారని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 242 వెబ్ సైట్లను బ్లాక్ చేసిన కేంద్రం...

### ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం కారణంగా యువత వ్యసనాలకు బానిసలవుతూ

### ఆర్థికంగా నష్టపోతున్నారని గుర్తించిన కేంద్రం

**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):**
అక్రమ బెట్టింగ్, ఆన్‌లైన్ జూదంపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. యువతను తప్పుదోవ పట్టిస్తూ సమాజానికి ముప్పుగా పరిణమిస్తున్న ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టే క్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 242 బెట్టింగ్, జూదం వెబ్‌సైట్లను బ్లాక్ చేసినట్లు కేంద్రం ప్రకటించింది. అంతే కాకుండా ఇప్పటి వరకు బెట్టింగ్, జూదాన్ని ప్రోత్సహిస్తున్న దాదాపు 8 వేల వెబ్‌సైట్లపై చర్యలు తీసుకున్నట్లు కేంద్రం



వెల్లడించింది.ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం కారణంగా యువత వ్యసనాలకు బానిసలవుతూ ఆర్థికంగా నష్టపోతున్నారని కేంద్రం గుర్తించింది. కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడం, ఆర్థికంగా చితికిపోవడం వంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం సమాజానికి తీవ్ర ముప్పుగా మారిందని అధికారులు పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.కేంద్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్‌లో ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ 2023ను తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఈ చట్టం ద్వారా నగదుతో ముడిపడిన గేమ్స్‌పై నిషేధం, రియల్ మనీ గేమ్స్‌పై కఠిన నియంత్రణలు అమల్లోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల ప్రభావంతో వింజో, నజారా టెక్నాలజీస్ వంటి ప్రముఖ ఆన్‌లైన్ గేమింగ్ వేదికలు కూడా రియల్ మనీ గేమ్స్‌ను నిలిపివేశాయి.కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ ఆధ్వర్యంలో దేశీయంగానే కాకుండా విదేశీ సర్వర్ల నుంచి పనిచేస్తున్న అక్రమ బెట్టింగ్ వేదికలను గుర్తించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్న వెబ్‌సైట్లపై నిఘా పెట్టి ఇప్పటి వరకు దాదాపు 8 వేల సైట్లపై చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## మేడారం జాతరకు దగ్గరపడుతున్న ఘడియలు -భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులకు ప్లాన్

వరంగల్,**జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):** ఆసియా ఖండంలోనే అతిపెద్ద మహోత్సవం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు శరవేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇంటిల్లిపాది తరలివెళ్లి మొక్కులు చెల్లించడం ఆనవాయితీ. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర సమీపిస్తున్న వేళ ఇప్పటికే చాలా మంది భక్తులు మేడారం బాట పడుతున్నారు. ఈనెల 28, 29, 30, 31 తేదీల్లో మహాజాతర జరగనుండగా భక్తులను తరలించేందుకు ఆర్టీసీ అధికారులు సమాయత్తం అవుతున్నారు. జాతర జరిగే మూడు రోజుల ముందు నుంచే ప్రత్యేకంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుంచి వివిధ ప్రాంతాల మీదుగా మేడారానికి భక్తులతను సురక్షితంగా తరలించేందుకు భూపాలపల్లి ఆర్టీసీ డిపో అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ నెల 25 నుంచి మొదలై జాతర మొదలు ఫిబ్రవరి 1 వరకు ప్రత్యేక బస్సులను



నడిపించనున్నారు. 8 రోజుల పాటు భక్తులను తరలించేందుకు ప్రత్యేకంగా 340 బస్సులను సిద్ధం చేశారు. రోజుకు సుమారు 50 ట్రిప్పులను నడిపించనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఇందుకు నాలుగు టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. సకాలంలో ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడంలో గతంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపించాయి. ఫలితంగా ప్రైవేటు వాహనాల్లోనే భక్తులు తరలివెళ్లడంతో అతి తక్కువ మంది ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఎదురైందనే ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం మహిళల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఈ జాతరలో ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలను కల్పించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న తరహాలోనే సూపర్ లగ్జరీ బస్సులు మినహా ఎక్స్‌ప్రెస్, ఆర్డీనరీల్లో మేడారానికి తరలివెళ్లే భక్తులకు ఉచిత ప్రయాణ సదుపాయం ఉంటుందని అధికారులు వెల్లడించారు. అయితే, చార్జీల పెంపు ఉంటుందనే చర్చ సాగతుండగా వాటిపై ప్రభుత్వం ఇప్పటికి స్పష్టతనివ్వలేదు. గత జాతర మాదిరిగానే చార్జీలను అమలు చేస్తారా.. లేదా పెంచుతారా? అనే విషయం తెలియాల్సి ఉంది. మరోవైపు 340 బస్సులను ఏర్పాటు చేస్తున్న అధికారులు వీటిని సమయానుకూలంతో పాటు ప్రయాణికలకు సరిపడా బస్సులను సకాలంలో అందుబాటులో ఉంచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలనే డిమాండ్ భక్తుల నుంచి వ్యక్తమవుతోంది.


# యుఫోరియా అందరికీ కనెక్ట్ అవుతుంది

## ట్రైలర్ విడుదలలో దర్శకుడు గుణశేఖర్



'యుఫోరియా'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు దర్శకుడు గుణశేఖర్. ఆయన దర్శకత్వంలో భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రమిది . ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ ఆలోచింపచేస్తుందన్నారు. యుఫోరియా'కు ప్రతి కుటుంబంలో ఒకరు కనెక్ట్ అవుతారు. కొత్త వాళ్లతో ఈ సినిమా చేయాలని 6 నెలలు ఆడిషన్స్ చేశాం. 20 మంది కొత్తవారిని తీసుకున్నాం. టీనేజ్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన వయసు. ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించినవారు అందరూ టీనేజ్ వాళ్లే. కథ వింటున్నప్పుడే సారా అర్జున్ అయితే బాగుంటుందని నిర్మాత నీలిమ చెప్పింది. సారా అర్జున్ నటిస్తేనే ఈ సినిమా తీద్దాం లేదంటే ఆపేద్దాం అని ఆమెతో చెప్పా. రేపు సినిమా చూశాక కూడా అందరూ ఇదే అంటారు. అంత గొప్పగా నటించింది. ఈ అమ్మాయి వయసు 17 ఏళ్లు అయినా.. చాలా ఉన్నతంగా ఆలోచిస్తుంది. ఈ రోజుల్లో ఇలాంటి కథ కచ్చితంగా ప్రేక్షకుల చెప్పాలి అని వెంటనే ఓకే చేసేసిందని అన్నారు. ఇందులో ఎంతో కీలకమైన మరో పాత్ర వింధ్య.. ఈ పాత్ర కోసం భూమికని తీసుకుందాం అని నీలిమ చెప్పగానే వద్దు అన్నాను. ఎందుకంటే భూమికను తల్లి పాత్రలో చూడడం నాకు ఇష్టం లేదు. తను ఎప్పటికీ నాకు ఒక్కడు'లో స్వప్నగానే కనిపిస్తుంది. కానీ, ఆమె అయితేనే ఈ పాత్రకు న్యాయం చేస్తుందనిపించింది. వెళ్లి అడగ్గానే కొడుతుందేమో అనుకున్నా.. స్క్రిప్ట్ చదివి ఓకే చేసింది. కొందరు నటీమణులు కేవలం గ్లామర్ పాత్రలే చేస్తామంటున్నారు. భూమిక ఈ సినిమాలో 17 ఏళ్ల అబ్బాయికి అమ్మగా నటించి వాటిని బ్రేక్ చేసింది. 'యుఫోరియా' రిలీజ్ అయిన తర్వాత ఆమె కచ్చితంగా ప్రశంసలు అందుకుంటుంది. అంటూ గుణశేఖర్ ప్రశంసలు కురిపించారు.


# ఫైర్ మీదున్నా... నిశ్శబ్దంగా పనిచేస్తున్నా! : రామ్ చరణ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన తర్వాతి సినిమా కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న భారీ యాక్షన్ డ్రామా 'పెద్ది' కోసం ఆయన కఠినంగా కసరత్తులు చేస్తున్నారు. తాజాగా జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫొటోలను పంచుకున్న చరణ్.. "ఫైర్ మీదున్నా... నిశ్శబ్దంగా పనిచేస్తున్నా!!! తర్వాతి సవాల్‌కు సిద్ధం" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ సినిమా షూటింగ్ అత్యంత వేగంగా జరుగుతోంది. గతేడాది డిసెంబర్‌లో ఢిల్లీ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఆ షెడ్యూల్‌లో రామ్ చరణ్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారని సినిమాటోగ్రాఫర్ రత్నవేలు ప్రశంసించారు. ఈ నెలాఖరు నాటికి సినిమా టాకీ పార్ట్ మొత్తం పూర్తయ్యే అవకాశం ఉందని సమాచారం. హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన భారీ సెట్‌లో, ప్రముఖ స్టంట్ మాస్టర్ శామ్ కౌశల్ ఆధ్వర్యంలో ఓ కీలకమైన ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు.వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఇందులో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. పాన్-ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# హిట్టు కొట్టి చూపించా వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా : శర్వానంద్


'నారీ నారీ నడుమ మురారి'తో చెప్పి మరీ హిట్టు కొట్టాన'ని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఈ కథ విన్న తొలిరోజు నుంచే ఇది తనకెంతో నమ్మకాన్ని కలిగించిందని.. ఈ సినిమా ఎప్పుడు విడుదల చేసినా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవుతుందని ముందే ఊహించానని.. ఇప్పుడా నమ్మకం నిజమైనందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శర్వా హీరోగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు శ్రీను వైట్ల అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. హిట్ కొడతానని చెప్పి మరీ కొట్టాను. సంక్రాంతికి రావాలన్న నా కల నెరవేర్చినందుకు నిర్మాత అనిల్‌కు ధన్యవాదాలు. నేను చాలా రోజులుగా హిట్ కోసం ఎదురు చూస్తున్నా. నాకు ఆ హిట్ ఇచ్చిన దర్శకుడు రామ్ అబ్బరాజుకు కృతజ్ఞతలు. ఈ చిత్రానికి మరో హీరో నరేశ్. మా నాన్న పాత్ర పోషించారు. సినిమా చూసిన వాళ్లంతా 'చాలా రోజుల తర్వాత ఇంతలా నవ్వుకున్నామ'ని చెప్తుంటే ఆనందంగా అనిపించింది. నేనెప్పుడు సంక్రాంతికి వచ్చినా అన్ని సినిమాలు ఆడతాయి. అందుకే ఇకపై ప్రతి సంక్రాంతికి నాకోసం ఒక స్లాట్ పక్కన పెట్టండి ..వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా. శ్రీను వైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీస్ నిర్మించనున్న నా తదుపరి సినిమా పండక్కే వస్తుందని అన్నారు. పండగ చివర్లో రావడం వల్ల ఎక్కువ థియేటర్లు ఇవ్వలేకపోయాం. కానీ, వచ్చే వారం నుంచి స్క్రీన్స్ పెరగబోతున్నాయి. ఇది చాలా పెద్ద హిట్ కొట్టబోతుందని అన్నారు నిర్మాత దిల్‌రాజు.



# సౌత్ స్టార్ హీరో నన్ను అవమానించాడు: తమన్నా

తెలుగు చిత్ర పరిశ్రమలో మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దాదాపు పదిహేను సంవత్సరాలకు పైగా హీరోయిన్‌గా కొనసాగుతూ, టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. కథానాయికగా మాత్రమే కాకుండా, ఐటెం సాంగ్స్‌లోనూ తనదైన స్టైల్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా తన కెరీర్‌లో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని బయటపెట్టింది.

ఒక సినిమా షూటింగ్ సమయంలో తనను ఓ బోల్డ్ సీన్ చేయమని అడిగారని, అందులో ఇంటిమసీ ఎక్కువగా ఉండటంతో తాను అసౌకర్యంగా భావించి నిరాకరించినట్లు చెప్పింది. ఆ విషయం సదరు సౌత్ స్టార్ హీరోకు నచ్చలేదని, సెట్‌లో అందరి ముందే తనపై అరిచి, హీరోయిన్‌ను మార్చేయాలని పేర్కొంటూ, అవమానించాడని తెలిపింది. ఆ సమయంలో తనకు తీవ్రంగా బాధ కలిగిందని తమన్నా వెల్లడించింది. అయితే ఆ హీరో తర్వాత తన వద్దకు వచ్చి క్షమాపణలు చెప్పినట్లు కూడా తెలిపింది. అయినా, ఆ హీరో ఎవరో మాత్రం చెప్పకపోవడంతో అభిమానుల్లో ఆసక్తి, చర్చ మొదలయ్యాయి.



# బాలీవుడ్‌లో రెహమాన్ వ్యాఖ్యల దుమారం..

## తిరిగి హిందువుగా మారాలన్న వీహెచ్‌పీ



ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ బాలీవుడ్‌లో తనకు అవకాశాలు తగ్గడంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా స్పందించింది. రెహమాన్ తిరిగి హిందూ మతంలోకి మారితే మంచిదని వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సల్ వ్యాఖ్యానించారు.ఇటీవల బీబీసీ ఏషియన్ నెట్‌వర్క్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెహమాన్ మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్లుగా హిందీ చిత్ర పరిశ్రమలో తనకు అవకాశాలు తగ్గాయని, దీనికి ఇండస్ట్రీలో మారిన 'పవర్ షిఫ్ట ఒక కారణమైతే, 'మతతత్వం' కూడా మరో కారణం కావచ్చని అభిప్రాయపడ్డారు. ఈ విషయం తనకు నేరుగా ఎవరూ చెప్పకపోయినా, పుకార్ల రూపంలో తెలిసిందని పేర్కొన్నారు.రెహమాన్ వ్యాఖ్యలను వినోద్ బన్సల్ తప్పుబట్టారు. "తనకు ఎందుకు పని దొరకడం లేదో ఆత్మపరిశీలన చేసుకోకుండా, మొత్తం పరిశ్రమ వ్యవస్థను నిందించడం సరికాదు. ఒకప్పుడు హిందువుగానే ఉన్న రెహమాన్ ఇలాంటి వ్యాఖ్యలతో ఏం నిరూపించాలనుకుంటున్నారు?" అని ఆయన పశ్నించారు.మరోవైపు, రెహమాన్ వ్యాఖ్యలతో సినీ పరిశ్రమలోని కొందరు విభేదించారు. ప్రముఖ రచయిత జావేద్ అక్తర్ స్పందిస్తూ.. హిందీ పరిశ్రమలో మతపరమైన వివక్ష లేదని, దిలీప్ కుమార్ (యూసుఫ్ ఖాన్), షారుఖ్ ఖాన్ వంటి ఎందరో కళాకారులు అగ్రస్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక ప్రముఖ నిర్మాత-దర్శకుడు కూడా రెహమాన్ వ్యాఖ్యలను 'చౌకబారు విమర్శ'గా కొట్టిపారేశారు. రెహమాన్ సంగీతంలో నాణ్యత తగ్గడం, అధిక ఫీజు డిమాండ్ చేయడం, ఆలస్యంగా పాటలు ఇవ్వడం వల్లే అవకాశాలు తగ్గాయని, అంతేకానీ మతపరమైన కోణం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలతో హిందీ చిత్ర పరిశ్రమలో కొత్త చర్చ మొదలైంది.

# లలిత నగర్ లో అనుమానాస్పద మృతి





**నంద్యాల క్రైం, జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణం లలిత నగర్ లో చోటు చేసుకున్న విషాద ఘటనలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మల్లికా అనే వివాహిత ఉదయమే ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. అంతకుముందు తన ఇద్దరు చిన్నారులకు పాలల్లో ఎలుకల మందు కలిపి తాగించిందని బంధువులు తెలిపారు. ఈ ఘటనలో తల్లి సహా ఇద్దరు పిల్లలు మృతి చెందారు. బంధువుల కథనం ప్రకారం, ఘటన జరిగిన రాత్రి భర్త ఉదయ్ ఇంట్లో లేదని తెలుస్తోంది. అయితే భర్తే ఈ ఘాతుకానికి పాల్పడి బయటకు వెళ్లి ఉండవచ్చని కొందరు బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా ఇంట్లో భార్యాభర్తల మధ్య తీవ్ర స్థాయి గొడవలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. మృతురాలి భర్త ఉదయ్ నంద్యాలలో ఫర్టిలైజర్స్ షాప్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. మృతి చెందిన పిల్లల్లో ఒకరు మగ పిల్లవాడు, మరొకరు ఆడ పిల్ల. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భార్యాభర్తల మధ్య కలహాలు, భర్త పాత్రపై వచ్చిన ఆరోపణలు సహా అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టంగానే ఉండాలి.

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ

**ఎమ్మిగనూరు, జనవరి, 17, (రిపబ్లిక్ న్యూస్)** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టంగానే ఉండాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, ఎండి అంజిబాబు పేర్కొన్నారు. శనివారంసిపిఎం పార్టీ ఎమ్మిగనూరు ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులు, సానుభూతి పరుల విస్తృత సమావేశం సుందరయ్య భవన్లో రాముడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి ఎస్ రాధాకృష్ణ, ఎండి. అంజిబాబు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గోవిందు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వి బి జీరాంజీ బిల్లును పార్లమెంటులో ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టం వల్ల గ్రామీణ పేద ప్రజలు ఒక్క పూటైనా తిండి తింటున్నారని తెలిపారు. అటువంటి చట్టాన్ని మార్చి జి రామ్ జి బిల్లును తీసుకురావడాన్ని విమర్శించారు. 125 రోజులు పని కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం అవాస్తవాలు చెబుతున్నదని అన్నారు. ఉపాధ్యాయ చట్టంలో గతంలో 100 రోజులు పని కల్పిస్తామని కేవలం 50 రోజులు మాత్రమే కేంద్ర ప్రభుత్వం పనులు కల్పించి ఉపాధి హామీ నిధులను కోత పెట్టిందని విమర్శించారు. రాష్ట్రాలకు గతంలో 10 శాతం నిధులు కేటాయించే వారిని ప్రస్తుతం రాష్ట్రాల వాటా 40 శాతానికి పెంచడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. కావున మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టం యధాతథంగా అమలు చేస్తూ 125 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎండి అంజి బాబు గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల 29 చట్టాలను కాల రాశి నాలుగు లేబర్ కోడ్లుగా అమలు చేయడం పెట్టుబడిదారుల అనుకూల విధానాలను కార్మికులపై బలంగా రుద్దడం తప్ప కార్మికులపై ఏమాత్రం ప్రేమ లేదని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కార్మికులకు 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచిందని, దీనిని కార్మికులు, ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కేంద్రం విధానాలను రాష్ట్ర కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తుంది అని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై కార్మికులు రైతులు మోయలేని భారాలను మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ను తన సొంత ప్రయోజనాలకు బిజెపి వాడుకుంటుందని ఆరోపించారు. 'సర్' పేరుతో దేశమంతటా లక్షలాది ఓటర్లను ప్రతి రాష్ట్రంలో ఓటర్ల జాబితా నుండి తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. తనకు వ్యతిరేకమైన రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం ఈడి, ఎన్ఐఏ, ఉప లాంటి చట్టాలను ఉపయోగించి ప్రభుత్వాలను లొంగదీసుకోవడాన్ని తప్పు పట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు, రైతులు, ఉద్యోగస్తులు ప్రజల కోసం నిరంతరం సిపిఎం పార్టీ పోరాడుతుందని, జనవరి 18 నుండి 22 వరకు ఉపాధి చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హనుమంతు, లక్ష్మీ నరసయ్య, రమేష్, సురేష్, సుభాన్, రాఘవరెడ్డి, అబ్దుల్లా, గోరె భాష, ఇస్మాయిల్, తిమ్మన్న, రాజా రమేష్, ఆంథోనీ పాల్గొన్నారు.




# లేని భూమిని కొనడం భావ్యమా

## ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి -పాములరాయి వెంకటేష్ డిమాండ్

## ఎవరెవరో వచ్చి ఈ భూమి మాదంటే ఊరుకోం

**అనంతపురం క్రైమ్, జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం రూరల్ మండల పరిధిలోని సోమల దొడ్డిలోని సర్వేనెంబర్ 151 లో 2 ఎకరాల ఉన్న భూమిని కొందరు దౌర్జన్యం చేస్తున్నారని పేర్కొన్నారు.

నాలుగు రోజుల క్రితం పెద్దన్న, మన్నెపాకుల మాధవ 20 మందితో కలిసి వచ్చి జెసిబి లతో రెండు ఎకరాల భూమిని చదునుచేసి, చెట్లను తొలగించి, బండలను పగలగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డుకునేందుకు వెళ్లిన మాపై పెద్దన్న మన్నెపాకుల మాధవ వచ్చిన వారందరూ దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. 2006 నుంచి ఇప్పటివరకు ఉప్పర సంఘం సామాజిక వర్గానికి చెందిన వారంతా ఆ భూమిని కొని ప్లాట్లుగా వేసుకొని పొజిషన్ లో ఉన్నారన్నారు. అయితే 1984 ముందే అమ్ముకున్న భూమి కోసం ఎవరెవరో తిరిగి వచ్చి ఈ భూమి తనదేనంటూ దౌర్జన్యం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దౌర్జన్యం చేస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



**నాగమ్మ , సత్యప్ప కు ఇది నకిలీ భూమి అని తెలుసు**

1984 సంవత్సరం లోపల సర్వే నెంబర్ 151లోని 7.25 ఎకరాల భూమిని మునిస్వామి వారి నలుగురు అన్నదమ్ములు కలిసి అమ్మేశారని పాములరాయి వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు అనంతపురం ప్రెస్ క్లబ్ నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాములరాయి వెంకటేష్ మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండల్ పరిధిలోని సోమల దొడ్డి గ్రామంలోని సర్వేనెంబర్ 151 లో ఉన్న భూమిని 2005లో ఉప్పర సత్యప్పకు 2.36 ఎకరాల భూమిని అమ్మడం జరిగిందన్నారు. అందులో భాగంగా సత్యప్పకు ఐదుగురు సంతానం కాగా అందులో ఇద్దరు కొడుకులు వారు కూడా చనిపోయారని, మిగిలిన ముగ్గురు కూతుర్లు ఉన్నారని అయితే పెద్ద కూతురు అయిన నాగమ్మ , సత్యప్ప ఇరువురికి ఇది నకిలీ భూమిని తెలుసని సూచించారు. అయితే సత్యప్ప చనిపోయిన తర్వాత నారమ్మ పేరు మీద 2022,23 లలో రూరల్ మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ వన్ బి, అడంగల్ చేయించుకుని తరువాత నారమ్మ, నాగమ్మ ఇద్దరూ కలిసి ఎమ్మిగనూరులో ఉన్న నీలకంఠ అనే వ్యక్తికి రిజిస్టర్ చేయించారన్నారు. అయితే ఆ భూమిని కొన్న నీలకంఠ రెండుసార్లు సోముల దొడ్డి గ్రామంలోకి వచ్చాడని, వచ్చిన నీళ్లకంఠతో అన్నా పొరపాటున మీరు భూమి కొన్నారు. అయితే కొన్న భూమి ఇక్కడ లేదు. మీరు ఇక్కడకు వచ్చి వీరందరికీ ఇబ్బంది పెడుతున్నారని పాములరాయి వెంకటేష్ హెచ్చరించానని కూడా తెలిపారు.

**ఆర్డిఓ కోర్టు ఆర్డర్ ప్రకారం సబ్ డివిజన్ లు రద్దు**

లేని భూమిని కొని .... ఎక్కడి నుంచో వచ్చిన మీరు ఇక్కడ ఉన్న వాళ్లకు ఇబ్బందులు పెడుతుంటే చూస్తూ ఊరుకుండలేక మాట్లాడానన్నారు. 151 సర్వే నంబర్ లోని భూ రికార్డులను ఉంటే తీసుకునే రమ్మని చెప్పడం జరిగిందన్నారు. అయితే ఆ భూమికి సంబంధించిన పత్రాలు, చెక్ బందులు, పొజిషన్ వదిలి సబ్ డివిజన్ చేసుకోవడం జరిగిందన్నారు. అయితే 2023లో ఎన్నో ఏళ్లుగా ప్లాట్లుగా ఉన్నాయి అయితే ఉన్న ప్లాట్లను సబ్ డివిజన్ చేసుకున్నారన్నారు. ఆ ప్లాట్లు కొన్న వారందరూ కలిసి ఆర్డిఓ కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. సబ్ డివిజన్ చట్ట విరుద్ధంగా జరిగింది కాబట్టి 31/05/2025 లో ఆర్డిఓ కోర్టు ఆర్డర్ ఇచ్చిందన్నారు. ఆ ఆర్డర్ ప్రకారం సబ్ డివిజన్ లు రద్దు చేస్తున్నామని అంతవరకు పెండింగ్ లో పెట్టడం జరిగిందన్నారు.

**రెండు ఎకరాల భూమి కొని పొజిషన్ లో ఉన్నాం**

ఈ సందర్భంగా కిష్టప్ప మాట్లాడుతూ
అనంతపురం రూరల్ మండల పరిధిలోని సోమలదొడ్డి గ్రామం సర్వేనెంబర్ 151 లో రిటైర్డ్ అయిన తర్వాత ఒక ప్లాట్ కొన్నామన్నారు. అందులో భాగంగా ఉప్పర సంఘం సామాజిక వర్గానికి చెందిన ఒక కళ్యాణమంటపు ప్రక్కన 151 సర్వే నెంబర్లు రెండు ఎకరాలు 1984లో మనోహర్ అనే వ్యక్తి కొని 2006లో ప్లాట్ వేసి అమ్ముతుంటే మొత్తం ఉప్పర సామాజిక వర్గం అంతా రెండు ఎకరాల భూమి కొని అప్పటి నుంచి పొజిషన్లో ఉన్నామని తెలిపారు.

**2006 నుంచి ఇదే భూమిలో పొజిషన్ లో ఉన్నాం**

నాలుగు రోజుల క్రితం పెద్దన్న మన్నెపాకుల మాధవ కలిసి జెసిబి తీసుకొని వచ్చి ప్లాట్లను చదువుని చేసి, చెట్లను పీకేసి బండలను పగలగొట్టి పక్కన పడేస్తుంటే నేనొక్కన్నే అడ్డుకున్నానని అయితే నాపై దౌర్జన్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 100 కు ఫోన్ చేయడం ద్వారా పోలీసులు రావడంతో సమస్య సర్దుమనిగిందని అయితే పోలీసులు వెళ్లి మీరు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసుకోండి ఇక్కడైతే గొడవ పడొద్దు అండి అని చెప్పడం జరిగిందన్నారు. అయితే 2006 నుంచి ఇదే భూమిలో పొజిషన్లో ఉన్నాము కానీ ఇప్పుడు పెద్దన్న మన్నెపాకలో మాధవ కొంతమందితో కలిసి వచ్చి దౌర్జన్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# రోడ్డు ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన

## నంద్యాల జిల్లా పోలీసు అధికారులు






**నంద్యాల క్రైం, జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సూచనలతో ప్రతి శనివారం "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం" నిర్వహించబడుతుంది. ఈ సందర్భంలో నంద్యాల జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుంది. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు వాహనాలకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను సరుకులను రవాణా చేయరాదు. బైక్లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# టీడీపీ కార్యకర్త తల్లి మృతి

## --నివాళులర్పించిన టిడిపి నాయకులు



**మంత్రాలయం,జనవరి, 17,(రిపబ్లిక్ న్యూస్):** మంత్రాలయం నియోజకవర్గం కేంద్రం లో తెలుగుదేశం కార్యకర్త సిద్దు తల్లి కురువ లక్ష్మి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు టిడిపి టౌన్ ఇన్చార్జి వరదరాజులు, ఎంపీటీసీ వెంకటేష్, మంచాల సొసైటీ డైరెక్టర్ డి సి తిమ్మప్ప, టిడిపి మండల కార్యదర్శి కమ్మరి నరసింహులు, వారు భౌతికకాయనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిద్దు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ కన్వీనర్ ఆర్కే రఘు, భూత్ ఇంచార్జి మేకల నరసింహులు, టిడిపి నాయకులు మాణిక్యం రాజన్న, రామచంద్ర, మిడిగిల దీన్నే కాశం, మిడిగిల దీన్నే రఘు, తదితర తెలుగుదేశం కార్యకర్తలు ఉన్నారు.

# రేలంగి నరసింహారావుకు తెలుగు వెలుగు సత్కారం



**అనంతపురం సాంస్కృతి కం, జనవరి 17,(రిపబ్లిక్ న్యూస్):**తెలుగు సినీ రంగంలో హాస్యానికి ప్రత్యేకమైన స్థానం కల్పించిన మహానుభావుడుదర్శకుడు రేలంగి నరసింహారావు సాధారణ జీవిత సంఘటనలను సహజమైన హాస్యంతో మలిచి, ప్రేక్షకుల ముఖాల్లో చిరునవ్వులు పూయించడంలో ఆయనకు సాటి లేరని తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల పట్టణంలో ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన గోరంట్ల కళోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ చిత్ర దర్శకులు రేలంగి నరసింహారావు గారిని, గోరంట్ల కళోత్సవం నిర్వాహకులు ప్రముఖ రచయిత చరిత్రకారులు మైనాస్వామీ గారిని తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ తరపున ఘనంగా సత్కరించారు. కార్య కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ఆచార్య గుండ్లూరు. బాలసుబ్రమణ్యం , లఘు చిత్ర , ప్రముఖ సినీ నిర్మాత జీ.యం.సురేష్ , నిర్వాహకులు జగదీశ్వర్.సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గోరంట్ల పట్టణంలో జానపద కళాకారులచే గోరంట్ల కళోత్సవం నిర్వహించడం , చక్కటి ఆతిథ్యంతో కళాకారులని గుర్తించి సత్కరించడం, కనుమరుగవుతున్న కళలను ప్రోత్సహించే దిశగా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని వక్తలు కొనియాడారు.

# టిఎన్‌జివో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




**హైదరాబాద్,జనవరి 17, (రిపబ్లిక్ న్యూస్)::** టిఎన్‌జివో యూనియన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్ లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు ఆవిష్కరించారు. శనివారం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో వీటిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు పలువురు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com